శ్రీ

# ఆనందబోధిని

సర్వవిషయముల చర్చజేయు మాసపత్రిక.

**వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్ ।**
**కనికల్ల నిజము దెలిసిన మనుజుడెపో నీతిపరుడు ॥**

| సంపుటము ౨ | ౧౯౩౨-వ సం॥ ఏప్రిల్ ౧-వ తేది, మదరాసు. | సంచిక ౧౧ |
|---|---|---|
| **Vol. 2.** | **Madras—1st April 1932.** | **No. 11.** |


## ఆంధ్రభారత హిందీప్రచారకసభ.

యావద్భారత భూమికిని ఉపకరించు సులభమగు భాషయొక్కటి కావలయునని యు అందువలన వ్యాపార సౌకర్యములు, జాతీయత, సంఘీభావము మున్నగునవి దేశమునకు సమకూడగలవనియు తలంపబడి అందుల కవసరమగు ప్రయత్నములు సాగింపబడినవి. తత్ఫలితముగ హిందీభాష రాష్ట్రభాషగా వ్యాప్తము గావింప నిర్ణయింపబడినది. భారతభూమియందు హిందీభాషా సంబంధముగలవారలు సుమారు యిరువదిరెండుకోట్లమంది గలరు. ఇంక యెటుజూచినను దక్షిణ దేశమందుగల ప్రజలే హిందీభాషాపరిచయము లేకుండనున్నారు. ఆ కారణమున 22 కోట్లు ప్రజలకు పరిచయముగల భాషను రాష్ట్రభాషగా నొనరించుటుత్తమముగ నిర్ణయింపబడినది. ఆ నిర్ణయానుసారముగ దేశీయమహాజనసభ యిందులకై ఒక ప్రత్యేక శాఖను నెలకొల్పి దేశమందలి పలుతావులందు ప్రచారకసంస్థలను నెలకొల్పియున్నది. ఆ కార్యక్రమమందలి యొక శాఖగా మన రాజధానియందు దక్షిణ భారత హిందీప్రచారక సమితి బయలుదేరినది. ఈ సమితి సంస్థాపింపబడి యిప్ప కెంతయో కాలము కాకపోయినను ఆంధ్ర, కేరళ, తమిళ రాష్ట్రములందు చాల ప్రచారమును గావించియున్నది. వేలకొలది యువతీయువకులకు హిందీవిద్యను గరపినది. వివిధరాష్ట్రములందు శాఖోపశాఖలను నెలకొల్పియున్నది.

ప్రస్తుత మీ సంస్థయొక్క కేంద్రకార్యాలయ భవన నిర్మాణమునకుగాను విరాళముల నొసంగవలసినదిగ కొందరు పెద్దల సంతకములతో విజ్ఞప్తియొక్కటి పత్రికలందు ప్రకటింపబడియున్నది. ఈ యుద్దేశమెంతయు గమనింపదగియుండినను ఆంధ్ర విశ్వకళాపరిషత్తును బడసి, ఆంధ్రరాష్ట్రమునకై పాటువడుచున్న ఆంధ్రులు యించుక యోచింపవలసిన యవసర మెంతేనిగలదు. అఖిల భారత జాతీయ మహాజనసభ ఆంధ్రులకొక ప్రత్యేకరాష్ట్రముండవలయునని నిర్ణయించినది. అదేవిధముగ కాంగ్రెస్ అఖిల భారత చరఖాసంఘముయొక్క ప్రత్యేకాంధ్రశాఖను ఏర్పాటుచేసి నిర్వహింపజేయుచున్నది. అదేరీతిగ ఆంధ్రులకొక ప్రత్యేక హిందీప్రచారసమితి యేల యేర్పరుపరాదనునదిమావాదము. తమిళ జిల్లాలందునకువలె యెక్కువప్రచారకులు ఆంధ్ర జిల్లాలయందు నియమింపబడకయున్నను హిందీ నేర్చుకొనువారిసంఖ్య ఆంధ్రజిల్లాలయందు ప్రబలముగనేయున్నది. అట్టియవసరమున ఆంధ్రులకొరకై ప్రత్యేకముగ నొక హిందీప్రచారక సభయున్నచో యెక్కువ ప్రయత్నమును ప్రతిఫలమును ఉండెడిదని మా విశ్వాసము. అందువలన ఆంధ్రులకై ఆంధ్రభారత హిందీప్రచారకసభ యనుపేర నొక హిందీప్రచారకసభకై ఆంధ్రులు ఆందోళనమొనరించి ఆంధ్ర రాష్ట్రమున కొక కేంద్రకార్యాలయమును యేర్పాటు చేసికొనవలయును. ఈ సంబంధమగు ఆందోళనమును ప్రతియాంధ్రుడును సాగింపవలయునని హెచ్చరించుచున్నారము.

## మిర్చి-మసాలా—

(ప్రపంచవీక్షణ.)

కుష్టువ్యాధివ్యాప్తము.—పాసిఫిక్ దీవులయందలి సమూ్రిలోని కుష్టువ్యాధులసంఖ్య 3 యేండ్లకాలములో నూటికి ముప్పదివంతున తగ్గింపబడియున్నట్లు సర్ లెనార్డురోగర్సుగారు లండనునగరమం దుపన్యసించుచు తెలిపియున్నారు. ఇంకను కొలదితీవ్రముగ పాటుపడినచో కుష్టువ్యాధి చాలవరకు తగ్గించుట కవకాశముండగలదని వీరికి ధైర్యముగనున్నది. ఈ రీతిగ ఇంగ్లాండునందలి కుష్టురోగనివారణమునకు బ్రిటిషుప్రభుత్వము పాటువడుచుండగ మన దేశమునం దేమి జరుగుచున్నది? కుష్టురో

గనివారణమునకని వైద్యశాలయినిధి యొకటికలదు. అటనట ప్రత్యేక చికిత్సాలయములు యేర్పాటుచేయబడియున్నవి, కాని యేమిలాభము! వాటియందు యెక్కుడవకాశము యూరపియనులకును, ఆంగ్లోయిండియనులకును యియ్యబడుచున్నదే గాని భారతీయులకు లేకపోవుచున్నదని వినవచ్చుచున్నది. ఇందుకు తార్కాణముగ మదరాసువంటి నగరములందలి కుష్టువ్యాధిగ్రస్థులసంఖ్య పెచ్చుపెరిగిపోవుచున్నది. ఈ ప్రత్యేకవైద్యాలయములందు చికిత్సలనందుతలంపుతో రోగులు గంపెడాసలతో వచ్చుటయు అవకాశము లేనికారణాన వీధులలో నిరాశాపరులై తిరుగుటయు తటస్థించుచున్నది. ఇదియెంతయు శోచనీయము. నిరుపేదలై ఆరోగ్యహీనులగు వీరలకు తగిన యవకాశములను కల్పింపవలసిన న్యాయమగుబాధ్యత ప్రభుత్వారోగ్యశాఖయందున్నది. వర్ణకారణమున యిట్టి ఆన్యాయము జరుగుటెంతయు సమంజసముగ లేదు.

<u>ఐర్లెండుప్రభుత్వము.</u>—ఐర్లెండుదేశముయీనాటికి జాతీయనాయకుని యాజమాన్యము క్రిందకువచ్చియుండుట ముదావహము. ఇదివరలో అనుకూలనియమములు, పరిస్థితులు కల్పింపబడియుండలేదని అనేకమారులు ప్రభుత్వనిర్వాహకబాధ్యతను అంగీకరించకయుండిన డీవెలరాగారియొక్క ఫియ్యన్నాఫైల్ పక్షము నేడు కార్యాచరణమునకు పూనుకొనియున్నది. డీవెలరాగారిపక్షము యెక్కువబలమును కలిగియుండనికారణమున సభయందలి కార్మికసభ్యులయొక్క సహకార మవసరమైయున్నది. అధ్యక్షస్థానము నలంకరించియుండిన డీవెలరాగారి గడ్డకట్టుకొనియున్న జాతీయభావములయెడ ఐర్లెండుప్రజల కెక్కువ విశ్వాసముకలదు. డీవెలరాపక్షమువారి ఉదారవర్తనాచిహ్నముగ జైళ్ళయందు యింతవరకును మ్రగ్గుటకు బంధింపబడియుండిన రాజకీయ ఖైదీలందరును విడుదలగావింపబడిరి. ఇంతటి ఉదారవర్తనమును ప్రదర్శించియుండిన ఫియన్నాఫైలుప్రభుత్వము డివెలరావంటి మహానాయకుని నాయకత్వముక్రింద దేశానుకూలమగు ఆదర్శప్రభుత్వమును సాగింపగలదని విశ్వశింపవచ్చును.

<u>బ్రియాన్ అస్తమయము.</u>—మహావక్త, శాంతిదూత, నిరాడంబరజీవి, 11 మారులు ఫ్రాంసుప్రధానమంత్రి, 25 మారులు మంత్రియునై ఫ్రాంసుదేశసౌఖ్యమునకును అంతర్జాతీయశాంతికిని విపరీతముగ ప్రయత్నించియుండిన ఎరిస్టైడ్ బ్రియాన్

మార్చి 7–వ తేదీన పారిస్‌నగరమున స్వర్గస్థుడాయెనని విని పాఠకమహాశయులు చింతింపమానరు. ఈ మహనీయుని శాంతిసంస్థాపనాప్రయత్నముల కెంతయు మెచ్చియున్న ప్రపంచము–అంతర్జాతీయ గౌరవచిహ్నముగ నోబెల్ బహుమానము లోకర్నొసంధి యనంతర మొసంగినది. ఈ శాంతిదూత తన జీవితములో 233 సంధి పత్రములమీద సంతకముచేసి జీవితమంతటిని శాంతిస్థాపనకొరకే వినియోగించియున్నాడు. ఆయుధవిసర్జనమునుగురించి బూటకపు టుపన్యాసములు సాగుచుండిన యీ సమయమున హృదయపూర్వముగ శాంతిని వాంఛించు బ్రియాన్, అస్తమించుట కడుంగడు శోచనీయము. ఇట్టి మహనీయుని మరణమునకు లోకమంతయు విలపించుననుట అతిశయోక్తికాదు.

"నానాటికితీసికట్టు నాగంభట్టు."—విద్యాప్రచారమధికముగ కావలయును, విద్యాలయములసంఖ్య యెక్కువకావలయును అనుచుండగ "నానాటికితీసికట్టు నాగంభట్టు" అనునట్లుగ మదరాసు రాజధానియందలి ప్రాథమికపాఠశాలలసంఖ్య యిదివరకునకన్నయు తగ్గింపబడియున్నది. ఇదివరలో 50,453 ప్రాథమికపాఠశాలలుండెడివి. నేడవి 50,121 కి తగ్గింపబడియున్నవి. ఇంతవరకును 1,412 పాఠశాలల కొసంగుచుండిన గ్రాంట్లుకూడ నిలిపివేయబడియున్నవి. దీనినిబట్టి రాష్ట్రమందలి మొత్తము 1,744 పాఠశాలలు తగ్గింపబడిన వనవచ్చును. విద్యాప్రచారమీరీతిగ తగ్గింపబడుటకు కారణము దేశము నెదుర్కొనియున్న ఆర్థికదురవస్థయేయని చెప్పబడియున్నది. కాని పాఠశాలలందు విద్యలనుబడయు వారిసంఖ్య మునుపటికన్న నూటికి 1.7 వంతున హెచ్చియున్నసమయమున విద్యాలయముల సంఖ్య తగ్గించుట కేవలమన్యాయము. 233.02 మొత్తపుఖర్చులో 128.27 లక్షలనే ప్రభుత్వమొసంగుచున్నవి. మిగత మొత్తమంతయును విరాళముల మూలమున సమకూడుచున్నది. రాష్ట్రముయొక్క వైశాల్యమును, జనసంఖ్యయు గమనింపబడునెడల విద్యకై ప్రభుత్వము వెచ్చించున దెంతమాత్రమును సరిపోదని నిర్భయముగ చెప్పవచ్చును. ప్రాథమికవిద్యాలయములసంఖ్య యెక్కువచేయబడవలసిన అవసరమేర్పడియున్న యీ సమయమున పాఠశాలలను తగ్గించుటయను ధ్వంద్వప్రభుత్వవిధానమందలి విద్యాశాఖామంత్రికి యెంతటి తక్కువయవకాశముకలదో స్పష్టమగుచున్నది.

**కళాకోవిదుని పైన శాసనము!**—కళాకోవిదులు, కవీంద్రులు, ప్రఖ్యాత శాస్త్రపరిశోధకులువచ్చుటయే మహద్భాగ్యముగతలంచి సంస్థానాధీశులు వారల నుచితరీతిని గౌరవించుట వాడుకయైయుండగ ఆవాడుకను తిరువాన్కూరు మహారాజు నేడు తప్పించియుండుట ఆశ్చర్యమును గొలుపుచున్నది. కవికిశోరమును కళాకోవిదుడునగు హరీంద్రనాధచట్టోపాధ్యాయగారు తిరువాన్కూరునందు జరగనున్న కళామహాత్మ్యమును సందర్శింపనేగియుండగ ఆయన వెంటనే తన సంస్థానమును వీడవలసినదిగ తరుణమహారాజుశాసించియుండు టెంతమాత్రమును సమంజసముగలేదు. హరీంద్రనాధుడు దేశదేశాల మన్ననలనందిన యువకవి; నటుడు. అట్టి కళామూర్తివచ్చుటవలన సంస్థానమందలి యువతీయువకులు కొందరిలో నూతనోత్తేజముదయింపవచ్చునని మహారాజుయెరుంగవలయును. నిరపాయకరుడగు కళోపాసకునివలన సంస్థానమునకేమి అశాంతి ఒనగూడగలదో మాకు బోధయగుటలేదు. తరుణమహారాజు తన ప్రధమపాలనా దినములందించుక ధీవిశాలతను ప్రదర్శించు టెంతయు నుత్తమము.

# ఫలరహితమగు ఆర్డినెన్సుల పాలనము.

(బ్రిటిషుపత్రిక హృదయాభిప్రాయము.)

[భారతదేశమందలి వర్తకులకన్న బ్రిటనునందలి వర్తకులే ఆర్డినెన్సుపాలనము యొక్క దాఋణఫలితముల నెక్కువగ గమనింపగలిగియున్నారు. కాని ఆ విషయమును మరుగుపరచి నిర్బంధవిధానమును ఇండియాయందు సాగింప హోరుగారు నిశ్చయించియున్నారు. దీనిని గమనించిన బ్రిటిషు వర్తకసంఘములును, వర్తకసంఘయాజమాన్యమున వెలువడు పత్రికలును నిర్బంధవిధానమును తీవ్రముగ విమర్శించుచు ఆర్డినెన్సులు వెంటనే ఉపసంహరింపబడవలెనని ప్రకటించుచున్నవి. లండను నగరమున వెలువడు "ఎకనమిస్టు" "Economist" వారపత్రిక ఆర్డినెన్సుల పాలనము గురించి గావించియుండిన ఖండనమును పాఠకుల యుపయోగమిట పొందుపరచియున్నారము. ఆ॥ సం॥]

అధికారమును బ్రిటిషుహస్తములనుండి భారతీయులకు అందజేయుట యనునది భారతదేశమందలి అన్నిపక్షములు ఇంగ్లాండునందలి రాజకీయవేత్త

లును అంగీకరించిన ఆదర్శగమ్యస్థానమె యనునది నిర్వివాదాంశము. బాధ్యతతోకూడుకొనిన యీ యధికారమును ఒక హస్తమునుండి యింకొక హస్తమునకు మార్పనిశ్చయించిన యనంతరము ఆలోచనతో కూడుకొనిన వర్తనమెంతయు అవసరము.

ఒక అంశముయొక్క పర్యవసానమునకే ఆర్డినెన్సులు అమలులోనికి కొని వచ్చుటయని రాజకీయవేత్తలెరుంగుదురు. అట్టి పర్యవసానము నాశించు ఆర్డినెన్సులు యెక్కువకాలము సాగింపబడుచో వాంఛితపరిస్థితులు యేర్పడుట దుర్లభము. ఆర్డినెన్సులు యేయుద్దేశముతో ప్రవేశపెట్టబడినవో ఆప్రధానోద్దేశమే నెరవేరదు.

ఉదాహరణముగ మనమొక అంశమును గైకొనవచ్చును. "బ్రిటిషు వస్తువులనేకొనుడు" అను ప్రచండమగు తీవ్రపచారమును యిక్కడ మనము సాగించుచున్నసమయమున భారతదేశములో "స్వదేశీవస్తువులనే కొనుడు" అను ప్రచారము తీవ్రముగా జరుపబడు నెడల మనము భారతీయులనేవిధముగా-యేన్యాయచట్టము ననుసరించి శిక్షింపగలము? మగబాతుల కాహారమైనవస్తువు ఆడుబాతులకు కూడ ఉపకరించునుగదా!

ఇట్టి పరిస్థితులందు మనము బ్రిటిషువస్తుచయము విక్రయింపబడనందుకు కినిసి నిర్బంధవిధానమునకు గడంగిన భారతీయహృదయములలో అంతవరకులేని అనుమానము తప్పక ఉదయించును; తత్ఫలితముగ మనమింతకాలమువరకును భారతీయులతో కలసి చేయుచుండినమేలును ఒక మారుగ ధ్వంసమొనరించిన వారమయ్యెదము.

న్యాయనియమములను బాహ్యముగ తిరస్కరింపకుండనే ఆర్డినెన్సులు చేయగలవుగాని విదేశీరాజకీయములతో జత కూడులాగునగాని స్వదేశీవ్యాపారముమాని విదేశీవ్యాపారము చేయులాగునగాని భారతీయులను మార్పజాలవు. ఆర్డినెన్సులు చేయగలదేమియో యింతవరకే చేసియున్నవి. ప్రతిఘటనభావమును అణంపగలిగినవెగాని నిర్మూలింపలేకపోయినవి. అణంపబడియున్న భావములు మరింత భయానకపరిస్థితులకు కారణములుకాగలవని మాయభిప్రాయము. అందువలన మునుముందు మరింత తీవ్రమగు పరిస్థితులు యేర్పడవచ్చును. ఇండియా ప్రభుత్వము యింక చుక్కాని మీద చెయివేసి ఇర్విన్ నడపినమార్గమునకు పడవను మళ్ళింపవలసినదినము లేర్పడినవి.

# భారతస్త్రీలు—మర్కటన్యాయము.

(డాక్టర్ గంగానాథజహా.)

[అలహాబాదు విశ్వకళాపరిషత్తు 'వైస్ ఛాన్సిలర్' డాక్టర్ గంగానాథజహా గారు ప్రయాగమహిళావిద్యాపీఠమందుపన్యసించుచు భారతనారీబృందమున కొసంగి యుండిన సందేసమెంతయు గమనార్హమైయున్నది. మర్కటన్యాయముగ పాశ్చాత్య స్త్రీల నాగరకతయొక్క మంచి చెడ్డలు, ఉపయోగానుపయోగములు గమనింపకుండ వాటినలవరచుకొను టెంతమాత్రమును పనికిరాదను శ్రీజహాగారి సలహాతో మేమెంతయు నేకీభవించుచున్నాము. దీనిని ఆంధ్రసోదరీమణులు ముఖ్యముగ గమనింప గోరెదము. ఆ॥ సం॥]

మనబాలిక లార్యలలనలు కావలయునని నేనెక్కువ వాంఛింతును. (ఆర్య=పరిపూర్ణశక్తి; లలన=శాంతయుతమగు మృదులసౌజన్యవర్తనము) మనబాలికలు విద్యావిహీనలై యుండవలయునని నేనెన్నండును అభిప్రాయపడియుండలేదు. బాలికలు విద్యలను తప్పకబడయవలయును. కాని బాలికలందెడు విద్యలు బాలురందెడు విద్యలతరహానుగాక వేరువిధమున నుండవలయును.

మనము దైవమునుండియు ప్రకృతినుండియు తప్పింపబడిన జీవితమును గడుపజాలము. మనము సృష్టిసహజమగు పద్ధతులను మార్పజాలము. మనము బాలికలను బాలురగను, బాలురను బాలికలుగను మార్పజాలముకాన నీప్రధాన సత్యసూత్రమును మనమెన్నండును మరువకుండ బాలుని పెద్దమనుష్యునిగను, బాలికను భారత సాధ్వీలలామగను తరిబియదుచేయుటకుమాత్రము భక్తిశ్రద్ధలతో పూనుకొనవలయును. ఈ యిరువదియవ శతాబ్దమందుకూడ స్త్రీలపథము పురుషులపథమునుండి వేరను యథార్థతను త్రోసివేయజాలము. కనుక బాలికలకువిద్య కరపెడిసమయమున నేనిపు డుదహరించిన ప్రధానాంశమునుమాత్రము ఆధారముచేసికొనియే కార్యక్రమనిర్ణయమునకు మనము పూనుకొనవలయును.

మన భారతజీవనపథములందు ''బానిసతత్వ''మనుపదము తరుచు ప్రయోగింపబడుచుండుటను మనమెరుగుదుము. బానిసతత్వము కొన్నింటియందేగాక అన్నింటియందును వ్యాప్తినందియున్నదను సంశమును గురుతింపకుండనుండజాలము. సామాజికవిషయములందు యీ యనుకరణమును—బానిసతత్వమును యెక్కువగ వ్యాప్తినందియున్నదను సంశమును మన మంగీకరింపవలయును. పాశ్చాత్యదేశములయందొక విషయము తరుచు చెప్పుచుండుటను నేనెరుగుదును. అలెగ్జాండ్రారాణి ఒకనాడు విందొసంగు సందర్భమున కాలినరము హఠాత్తుగా పట్టుపడియున్న కారణమున ఆమె యించుక కుంటుచు నడచియుండెను. గౌరవసమాజమందామె కాదినములందెక్కువ పలుకుబడియుండెను. అటులామె కుంటుటనుగాంచిన ధనికులిండ్ల స్త్రీలందరును కొలదిగ కుంటుటొక నాగరకవిధానముగ గైకొని మరుసటి దినమునుండియు కుంటుచు నడువదొడగిరి. సింగారించుకొనుటయందు భారతీయులమగు మనము కూడ పైవిధమునకువలెనే వ్యవహరించుచున్నాము. పాశ్చాత్యవనితలు వెంట్రుకలను కత్తిరించుకొనుచున్నారుగదా యని మనదేశమందలి కొందరు సామాజికవనితలు జుత్తుకత్తిరింపులకు వెంటనే అలవాటుపడియున్నారు. ఇంగ్లాండు, అమెరికావనితలు చేయుచుండుటకు యేదో మంచి కారణముండునని తలచువీరు వెంటనే నిస్తంత్రవార్తాప్రచారమువలె ముందుగా Bobbed Hair నకు దిగుచున్నారు. జుట్టుకత్తిరింపులవలననే ఇంగ్లాండు అమెరికాదేశములకు సౌభాగ్యము చేకూరినదిగాన మనకు కూడ అట్టి సిరి పట్టువడగలదని వీరు తలంచుచున్నారా? ఇట్టి సింగారములందేగాక యితరములగు జీవితపథము లన్నింటియందుననుకూడ మనము పాశ్చాత్యవిధానముల ననుకరించుచున్నారము. పాశ్చాత్యవిధానములనుగాంచి వాటిని మర్కటములకువలె అనుకరించుటకన్న వాటి అవసరానవసరములను ఉపయోగానుపయోగములను గురుతించి మంచివాటినే గురుతించి, వలయు సవరణలతో మనదేశమున కనువగుపద్ధతులను గైకొనుటెంతయు ధీవర్తనముకాగలదు. అందువలన యితరదేశములకువలె పెడమార్గములబడి కష్టపరంపరలపడుట తప్పిపోగలదనియు నేను విశ్వసించుచున్నాను. ఇతరుల అనుభవమును గమనించి అందువలన మనము లాభమునందవలయునేగాని వారివలె యిడుములగుందు టెంతమాత్రమును పనికిరాదు.

# తప్పెవరిది?

వనవిహారి.

తప్పెవరిది–ఆమెదా? అతనిదా? అనేకమంది తప్పు ఆమెదనే అంటూ నిందాపూర్వకవాక్యములను తీవ్రవిమర్శలను చేస్తూవున్నారు కాని నేనుమాత్రం యీ జనసమూహముయొక్క తెలివితక్కువ నిర్ణయముతో యెంతమాత్రమున్ను యేకీభవించను. జాలికన్నా నిజం తెలుసుకోని తప్పు యిద్దరిమీదనువున్నదనిఅన్నాఅన్న వాళ్లు నూటికి ఒక్కడుకూడా కనబడడములేదు. ఇంక ప్రపంచానికి కళ్లులేవంటే ఆగ్రహమెందుకు?

లలితకు ఆర్థముకాకపోయినా చాలవరకు స్వేచ్ఛావాతావరణంలో పెరిగింది. శోభనాద్రి ఛాందస వాతావరణముమధ్య మూఢనమ్మకములతోకూడుకొనిన కట్టుదిట్టాలమధ్య పెరిగినవాడు. ఇద్దరినీ వొకచోటజేర్చి పర్యవసానం విచారభూయిష్టమైతే–ఆదాంపత్యం అననుకూలమైయుంటే–అల్లుకొనిపోవలసిన ప్రేమవల్లికలు ఆమడామడ దూరాలకుపోతే–తప్పుయెవరిది? సంధానకర్తలదా? ఛాయామాత్రమైన సామాజికనియమాలను తాత్కాలికంగా ముఖ్యమనితలచిన తల్లిదండ్రులదా? లేకపోతే మగరాయుణ్ణిగదా నామాటయే చెల్లాలంటూ ఛాందసవర్తనాన్ని యింతైనా తగ్గించని శోభనాద్రిదా?–అది కాకపోతే స్వేచ్ఛవాతావరణంలో పెరిగి నిర్మలప్రేమవర్తనకు అలవాటుపడిన లలితదా?—నిజం తెలుసుకోనదలచినవాళ్ళకు యివన్నీ సమస్యలు.

మొదటినుంచీ యీచరిత్రఅంతా పూర్తిగా యెరిగివుండడముచేత నేను తప్పెవరిదో నిర్ణయించి నిరాఘాటంగా చెప్పగలను కాని అలాగుచేయడమువల్ల ప్రజాసమూహాలు వక్రత్వాన్నివదలవు. ఆకారణంవల్ల నేను యెరిగినన్నివిషయాలు మీయెదట నుంచి తప్పుయెవరిదో నిర్ణయించుకొనవలసినదిగ మీకే వదలివేస్తా.

ఒకనాటికి ఒకనాటికి పెరుగుతూవున్న వయసు, శాఖా సౌభాగ్యంమీదవున్న వ్యామోహంకలసి తల్లిదండ్రులను తర్వితపుచ్చాయి. వివాహపువెర్రి, ధనదాహం శోభనాద్రిని తొందరపరచాయి. ఉభయపక్షములు సంధానకర్తలద్వారా వడివడిగా ప్రయత్నాలు సాగింపడంమొదలు బెట్టాయి.

ఆటంకములు లేని జీవనానికి అలవాటుపడిన లలితకు అప్పుడప్పుడే వివాహవిషయము, ప్రేమోద్దేశములకు సంబంధించినకలతఅభిప్రాయాలు బయల్దేరాయి. అవి వాటంతటఅవే చక్కని స్వతస్సిద్ధమైనమార్గాలలో పడుతూవున్నవి. ఇంతట్లో పెండ్లి ప్రయత్నాలు పూర్తిఅయినవి. పెండ్లిసాగింది. కలచిపారవేస్తూవున్న నూతనాభిప్రాయాలమధ్యబడి తన్నుకొంటూవున్న లలితకు అంతా అయోమయం. పురుషులరివాజు ప్రకారం పుస్తెకట్టిన మర్నాడునుండే శోభనాద్రి 'భార్య' మీద పౌరుషంచూపడము మొదలుపెట్టాడు. ప్రక్కపాపటతోసి మధ్యపాపట తీయ్యమన్నాడు. డాబామీదకు యెన్నడూరాకూడదన్నాడు. పతివ్రతలకథలే చదవాలిగాని పత్రికలు మరేమిన్నీ చదవరాదన్నాడు.—స్వేచ్ఛావాతావరణంలో పెరిగిన లలితకు—శోభనాద్రి శాసనాల—కన్నింటికీ "ఏంచేత వద్దనడం?" అన్నప్రశ్నయే. బయల్దేరుతూవుంది.

వివాహానంతరం ఒక యేడాదిగడచింది. లలితలో హటాత్తుగా సందేహాదుక్కులు బయల్దేరాయి. ఆమెముఖం యెప్పుడూ ఆలోచిస్తూవున్నట్టుగా కనబడడం, మితవాక్కు యివన్నీపరిచయులకు జాలికలిగించేవి. ఇటువంటి దినములలోనే లలితకు నిర్బంధములు యెక్కువ అయాయి.

శోభనాద్రిపెట్టిన యీనిర్బంధంతో లలితలో క్రోధంబయల్దేరింది. ఒకరిద్దరితో మాటాడుతూవున్నప్పుడు శోభనాద్రి వారించాడు. లలితకు లోలోన కుతకుతలాడిపోయింది.

"మాటాడితేయేం?"

"యితరులతో నీవు మాటాడరాదని నేనంటే నీవు మాటాడరాదు, యింక దానికి తిరుగులేదు" అని అధికారంతో అన్నాడు.

"కారణం?"

"జాగ్రత!"

లలిత ఆలోచించింది. కొంత అర్థంచేసుకుంది భర్తవర్తన. 'సరే,యితరులతో మాటాడరాదంటే మాటాడను, తానుకూడా అలాగునే వుంటాడుకావోసు, చూదాం' అనుకుంది తనలోతాను.

అదిపండుగదినం, అత్తవారింటికి వెళ్ళింది లలిత. ఆమె ఆ యింటిలో యెంతో

కాలంనుంచివున్న పిల్లకువలె కేరుతూ గెంతుతూవుంది, అలా ఆడుతూ పాడుతూ సా యంత్రం అలసిపోయి డాబామీద సంధ్యచీకటిలో కన్నుమూసింది.

లలితకు కొంతసేపటికి మెలకువ వచ్చింది. ఎక్కడనో శోభనాద్రికంఠం, ఒక స్త్రీ గుసగుసలు వినబడుతూవచ్చాయి. కొంటెపిల్ల చెవులు నిక్కపొడుచుకు వింది.

లలిత గ్రహించింది; శోభనాద్రి యెవరితోనో సరససల్లాపము లాడుతూవున్నా డు. లలితమండిపోయింది. "శోభనాద్రిచెంతనున్న స్త్రీ, చీకటిలో మాయమైన తరువాత, లలిత నిప్పులుగ్రక్కుతూ పరాయివాళ్ళతో మాటాడరాదని శాసించారే, మీరు చేస్తున్నదేమిటి? ఇది మీరు చెయ్యవచ్చా?" అంది.

సమాధానం ఒక్క వికృత మందహాసం

అవమానం జరిగినట్టనిపించింది లలితకు.

"ఏమలా నవ్వుతారు? సమాధానం యియ్యండి!"

"నన్ను ప్రశ్నించడానికి నీకధికారంలేదు. నేను తొంభై స్త్రీలతో మాటాడ తాను, మంతనాలుచేస్తాను, నీకు అడగడానికిహక్కు లేదు."

లలిత వడిగా క్రిందికివెళ్లింది.

అసలే ప్రేమలేదు; ప్రైకారణంచేత పట్టుదలలు పెరిగాయి. కాని తల్లిదండ్రుల పోరువల్ల తన ఆగ్రహాన్ని చంపుకొనగలచినా స్త్రీలు యెందుకునుపనికిరాని గడ్డిపోచ లనిచెప్పే శోభనాద్రితో కాపురం చెయ్యడమంటే మనస్సు అంగీకరించదు.

శోభనాద్రి మగవానిస్వేచ్ఛను పూర్తిగా అనుభవిస్తానంటూ అవినీతిపథాల పడిపోయి సంచరించడమేగాక తన వీరకార్యాలన్నింటినీ గర్వంగా చెప్పుకొనేవాడు లలితదగ్గర. లలితకు మరింత అసహ్యం.

ప్రేమలేనికాపురం వద్దనుకుంది, కాని లలితతలిదండ్రులుమాత్రం వదలుతారా? మాపేరు చెడగొట్టవద్దని నిత్యమూ పోరుపెడుతూవచ్చారు.

లలిత యేంచెయ్యగలదు? ఒకప్రక్క ప్రేమలేని పశుత్వానికి లలితమనస్సు ఒప్పు కొనడములేదు. రెండవప్రక్క శోభనాద్రిచేస్తూవచ్చిన అవమర్యాద శరీరాన్ని కాల్చి పారేస్తూంది.

లలితకు కర్ణకఠోరమైన వార్తలు వినవచ్చాయి. ఒకనాడు అత్తవారింటికివచ్చి 'నీవు కాకపోతే లక్షామందైనా వేలమంది వున్నారు నాకు' అన్నాడు శోభనాద్రి. అటువంటివానివద్దకు—అందులోను భార్యగా జీవించడానికి యెలాగు అంగీకరించడం?—లలితమనస్సు యెంతమాత్రమున్ను అంగీకరించడము లేదు.

లలితకేందారి? తన స్వచ్ఛమైనప్రేమకు దారిలేదు. ఆత్మగౌరవం నిలుపుకుందామంటే అంతరాయములు యెక్కువగా వున్నాయి, యింక యేంచెయ్యడం?—లలిత ఆలోచనకట్టిపెట్టింది.

లలిత శోభనాద్రియింటికివెళ్ళి మూడు రాత్రులయింది, అది నాల్గవరాత్రి. శోభనాద్రి మండిపడుతూవున్నాడు. లలిత యేమిన్నీ శోభనాద్రిని లెక్కచెయ్యడము లేదు సరేగదా తన్ను దగ్గరకు రానియ్యడము లేదు. శోభనాద్రి 'మగరాజు,' ఎలాగు భరిస్తాడు? మోటుతనమేసాధనం, బలవంతంగా ఆమెను ఆలింగనంచేసుకోనదలచాడు. లలితమాత్రం కంగారుపడలేదు. పడుకున్న లలిత ఒక్కమారుగాకూచుంది. మెరపువలె యేదో మెరసి "జాగ్రత" అంది. "అబ్బో" అంటూ శోభనాద్రి ఒక అడుగు వెనక్కివేశాడు, కాని మళ్లీముందుకువచ్చాడు. "నాకువద్దంటే యీబలాత్కారం యెందుకు? యింకొక అడుగువేశారా, దీనితో మన యిద్దరిప్రాణాలు అంతమౌతవి. జాగ్రత" అంది లలిత.

శోభనాద్రి తలుపుతెరిచి బయటపడ్డాడు. దానితో వూరంతా గోల. లలితను లోకులు 'మహాకాళిరా' అన్నారు—ఇది లలిత యొక్కచరిత్ర. ఇప్పుడు దాన్నివిన్న మీరు తప్పెవరిదో నిర్ణయించండి.

# పాఠకుల ప్రశ్నలు-సంపాదకుని సమాధానములు

"సురభి" నర్సాపురం:—ఉన్నది వున్నట్టువ్రాస్తే తప్పులేదనుకుని మీ సలహాకు వ్రాస్తున్నాను. నన్ను పెండ్లిచేసుకోనడానికి ఒక ధనవంతుడైన యువకుడు వస్తున్నాడు. మాది నిరుపేదకుటుంబము. మేము వాళ్ళయింటివద్ద వున్నప్పుడు ధనవంతులైన తన యితరబంధువులువస్తే మేము కనబడకుండా ప్రక్కనేవున్న చిన్న యింట్లో సంబంధంలేనివాళ్ళకుమల్లేవుండాలట. ధనముందికాబట్టి నేను సుఖపడతానని మా అమ్మ ఉద్దేశం. నాకది అవమానకరంగా కనబడుతున్నది.

వివాహమునకు ప్రేమయే ప్రధానముగాని ధనముకాజాలదు. ప్రేమయున్నచో ఆ యువకుడు మీ విషయమున యిట్టి అవమానకరమగు షరతుల నెన్నంటికిని కోరియుండడు. ప్రేమలేని వివాహము, సమానత్వములేని వివాహము యెంతమాత్రమును వాంఛనీయముకాదు. మీ మాత ధనసంబంధమగు సౌఖ్యమునే చూచుచున్నదికాని భార్యాభర్తల మధ్యనుండవలసిన మైత్రిభావప్రాధాన్యమును గమనించుటలేదు. ఆ కారణమున ఆమెకు మీయభిప్రాయమును స్పష్టమున తెలియజెప్పు టెంతయు అవసరము.


"పూలరంగడు" విశాఖపట్నం:—నా మిత్రుండొక్కడు నన్ను వేధించుక తినుచున్నాడు. తన్ను కొన్ని పత్రికారాజంబులు తీవ్రంబుగ విమర్శించుచున్నవనియు వాటిని చదివి భరించి యూరకొను టాతని కెంతమాత్రంబును మనం బంగీకరించుట లేదు. పాపమాయన గౌరవస్థానంబుల కెల్లవేళలను చేయిచాచుచుండును. అట్టి యవసరంబున యీ పత్రికారాజంబులలో కొన్ని యీరీతిని ఆయనలోపంబులను ప్రచురించుటవలన నెంతయు అంతరాయము వాటిల్లుచున్నదని విలపించుచున్నాడు. నాకు నిజముగ మనంబున జాలిజనించుచున్నది. ఈ నామిత్రుడు ఆ పత్రికారాజంబుల మీద మానసష్టపు దావాలను కొనిరావచ్చునా?—

మీ మిత్రునిగురించిన వివరములనెరింగిన మాకొక వంక జాలియు, నవ్వును వచ్చుచున్నది. కొన్నిపత్రికలలో ఆయనమీద కావింపబడుచున్న విమర్శనలందలి విషయములు అసత్యములని ఋజువు చేయగలిగిననేగాని మానసష్టపుదావాదెచ్చుటకు వీలులేదు. విమర్శలందలి వాలవవంతు అంశము లేనియు నిజములగుచో యింక లాభములేదు. కనుక మానసష్టపు దావావిషయమై చింతించుటకన్న


మీ మిత్రునివర్తనమందుగల లోపములను సవరించుకొను టుత్తమము కాగలదు. ఆ విషయము మీ మిత్రునికి బోధచేయుడు; బుద్ధిచెప్పుడు.

"ప్రేమి" హైద్రాబాదు:— నా నాలుగేండ్ల బిడ్డకు దీర్ఘవ్యాయిలావల్ల విపరీతమైన నీరసము సంప్రాప్తించినది. అందువల్ల ఇంగ్లీషువైద్యులు సలహాయిచ్చిన "టానిక్" లను యిప్పించాను, లాభంలేదు. మీరు ఏవైనా మంచిటానిక్ లను చెపుతారా?

మనదేశమందలి మూలికలతోడ తయారుచేయబడిన బలవర్ధకౌషధముల నుపయోగించు టెంతయు మేలు. మీబిడ్డకు మదరాసు ఆయుర్వేదాశ్రమమువారి జీవామృతము నిచ్చు టుత్తమము కాగలదు. ఇందువలన మీబిడ్డనికి కండపుష్టిగాను కాంతియు చేకూరగలదు. అనుభవపూర్వకమగు నీసలహాను గైకొనెదరుగాక.




మతగురువులనేవారు మునుపటిరోజులలో పల్లకులెక్కేవారు లేదా నడచేవారు. ఇప్పుడు మోటారులేకపోతే బూడిదబుస్సన్నత్రెయుండవలసిన యీస్వాములకు ఒక నిముసముకూడా గడవడము లేదు.



# గాంధిగీత

## అంటరానితనము.

మోహనదాస కరమ్‌చంద్ గాంధి.

హిందూమహమ్మదీయ సఖ్యతనుగురించి యెట్టి అపోహలు ప్రచారములో నున్నవో అట్టి అపోహలే అంటరానితనమునకు సంబంధించికూడకలవు. స్వరాజ్యము కొరకు నేను అస్పృశ్యులయొక్క అభివృద్ధిని ధ్వంసమొనరించుచున్నానని కొంతమంది తలంచుచున్నారు. కాని లక్షలకొలదిగనున్న అస్పృశ్యులుమాత్రము నన్ను గురించి అట్టి అపోహలన్నింటికిని గలిగియుండరని నా నమ్మిక. సామాజికసఖ్యతలేనిదే స్వరాజ్యము లేదని నేనెట్లు విశ్వసించుచున్నానో, అట్టులే అంటరానితనము నిర్మూలింపబడకున్నంతకాలము స్వరాజ్యము లేదని హృదయపూర్వకముగ నమ్ముచున్నాను. కాని స్వరాజ్యముండినచో సంస్కరణవిషయములు అంతసులభసాధ్యములు కాజాలవు. ప్రభుత్వమునకు హిందూమహమ్మదీయసఖ్యతగాని అంటరానితనము పోవుటయనునదిగాని అంత అవసరము లేదు.

నాశికాక్షేత్రమునసాగెడి తగాయిదాను గమనింపుడు. సనాతనులు తప్పుమార్గమునపోవుచున్నారని ప్రభుత్వమెరుంగును. కాని ఆ విషయమున ప్రభుత్వమేమిచేసియున్నది? సనాతనులకడ బలమున్నదని యెరింగియున్నకారణమున ప్రభుత్వము అంటరానివారి హక్కులను సనాతనులకై బలిగావించియున్నది. సనాతనులనందరనొకచో సమావేశపరచి వారలవర్తనమునకు సంబంధించినవాదమును కొంత సాగింపవలసియున్నది. అదేవిధముగ అస్పృశ్యులను సమావేశపరచి కయ్యమునకు గడందవలదని వారికి హితవుగరపియుండవలసియున్నది. కాని యిందులకు నిష్పక్షపాతహృదయ మవసరము. కాని అట్టివర్తనము ప్రభుత్వము కడ లేకపోయినది. ఇరుపక్షములును పోరుసల్పుటను గమనించి బలమగుపక్షముతరపుననుండుటయే ప్రభుత్వమున కిష్టము. కాని సదయహృదయులగు కొందరు ఆంగ్లేయులు యిటులనినందులకు కొంత సందేహించె

దరు. కాని యిటులనుట నిత్యము జరిగెడివిషయముల నాధారము చేసికొనియెగాని ఆధారము లేకుండ చెప్పుటలేదని గమనింపగోరెదను.

అట్టి యభిప్రాయముగల నేను స్వరాజ్యోదయమునకై పాటుపడకుండనుంటి నేని మైనారిటీసంఘముల విషయమున నేనన్యాయము చేసినవాడనయ్యెదనేగాని న్యాయమునాశించి పాటుపడినవాడను కాజాలను.

ఈ సందర్భమున నా అంటరానిసోదరుల కొక హితబోధ గావించెదను. ఆంగ్లేయులు మనకనులను తెరచుటవలననే యీ అంటరానితనము నిర్మూలనమొనరింపబడవలయునను తలంపు ముందునకు వచ్చినదని నా అస్పృశ్యసోదరు లెంతమాత్రమును నమ్మరాదు. అధోగతిపట్టియున్న హిందూసంఘమునందునకువలెనే పాశ్చాత్యతత్వమునందు అంటరానితనమనునది ఆయాకృతితో మాత్రమును లేదు. కాని ఆంగ్లేయులు కొన్నివిషయములందు మన్నకన్నను ఉన్నతమగువర్తనమును కలిగియుండినను మరి కొన్నింటియందు వారు మనకన్న యెన్నియోమడుంగులు అధోగతిపాలై అంధకార కూపములబడియున్నారు. మన అకార్యములను పెంచిపెంచి మనకనులయెదుట ప్రదర్శించి ఆత్మగౌరవము చనిపోవుటకు తగినపరిస్థితులు కల్పించిరి. అందువలన మనము వారికన్న తక్కువయను ఉద్దేశము మనయందుదయించినది. "మనలో పొడుగాటివ్యక్తికూడ వారిముందు మోకరింపవలసివచ్చినది" అని గోపాలకృష్ణగోకలే చెప్పియున్నాడు. ఈ నిజాంశమును ఆంగ్లేయులు గుర్తించు నెడల వారివలన మన నాగరకత అభివృద్ధినందినదో అధోగతిపాలయినదో తెలిసికొనగలరు.

నేడు హిందువులు అంటరానిసోదరులను అభివృద్ధిలోనికి న్యాయము ననుసరించి కొనిరావలసియున్నది. ఇదివరలో హిందూసంఘము తనవారియెడచూపియుండిన నిరాదరణమున కెంతయు పశ్చాత్తాపపడి వారియభివృద్ధికొరకు వేగిరము పాటుపడవలయును. అంటరానివారు ఆలయములందు ప్రవేశించుటకు అవకాశము కలిగింపవలసినబాధ్యత హిందువులమీదనున్నది. ఈ సందర్భమున అవసరమగుచో స్పృశ్యులు సత్యాగహ మొనరింపవలయును. ఈ కార్యాచరణమునకుగాను దేశీయమహాజనసభ శ్రీజమ్నాలాల్ బజాజ్‌గారి నాయకత్వముక్రింద నొక ప్రత్యేకసంఘమును నిర్ణయించియున్నది. ఈ సంఘము అంటరానితనమును నివారించుటకుగాను తీవ్రముగ ప్రయత్నించియున్న సంగతియు తన్మూలమున కొంతమేలు చేకూరినసంగతియు అంటరాని

# యుద్ధం! యుద్ధం!! యుద్ధం!!!

(యూరపుఖండమందలి భయంకర ప్రయత్నములు.)

నానారాష్ట్రసమాఖ్య యాజమాన్యముక్రింద మాసములతరబడి చర్చలను సాగించుచున్న ఆయుధవిసర్జనాసంఘముయొక్క సమాలోచనా సారాంశములతోడను, వాదోపవాదములతోడను పత్రికలు నిండిపోవుచున్నవి. గడ్డకట్టిన సామ్రాజ్యవాదులే యిందులకు పట్టుదలతో పూనుకొనియున్నయట్లుగ చర్చలు విపరీతముగ సాగించుచున్నారు. ఈ సందర్భమున సోవియట్ప్రభుత్వము తీవ్రమగు సూచనలను గావించియున్నది. ౧౯౨౭-వ సంవత్సరములో సంపూర్ణాయుధ విసర్జనమును వాంఛించుచు ఒక తీర్మానమును రష్యావారు కొనివచ్చిరి.

ఆ తీర్మానమును సామ్రాజ్యవాదులగు యితరప్రభుత్వప్రతినిధు లేవిధముగ గైకొనిరి? "పెద్దపెద్ద ప్రభుత్వములన్నియును యుద్ధసన్నాహములను గావించుకొనుచు పైకిమాత్రము శాంతివాతావరణమని హడావుడిచేయుచున్నారు, రష్యాప్రతినిధ సలహాతో యీ బూటకమంతయు బయటబడుచున్నది" అనిజార్జి బెర్నార్డుషా యీసమితి ప్రయత్నములను "No more war" అనే శీర్షికక్రింద ౧౯౨౮ లో నిర్మొగమాటముగ వ్రాసియున్నాడు.

నాటినుండి నేటివరకును కొంత కర్మకాండసాగుచునే వచ్చియున్నదికాని ఆగలేదు. కాని కార్యమేమైన సానుకూలతకు వచ్చియున్నదా? పదివత్సరముల కెక్కువ

---

సోదరులేయిప్పటికి గురుతించియుందురు. ఒకప్రక్క సంస్కారులు అంటరానితనమును నిర్మూలించుటకుగాను ప్రయత్నించుచున్నారు. హిందూమతమునకు అంటరానితనమొక పెద్దమచ్చ. ఇది నిర్మూలింపబడిననేగాని యేమియు లాభములేదు. ఇందులకు కాంగ్రెసు కంకణముధరించి పనిచేయుచున్నది. అందువలన నిది రాజకీయకారణముగ కొందరుతలంచిన తలంపవచ్చునుకాని అంటరానితనము యేకారణముననేనియు యేమార్గముననేనియు నిర్మూలింపబడవలెనని నేను విశ్వసింపుచున్నాను.

కాలము గడచియున్నది. వాషింగ్టన్, లండనునగరములందు జరిగియుండిన నౌకా నిర్ణయసమావేశముల ఫలితముగ యుద్ధనౌకలసంఖ్య తగ్గింపవలసినదిగ తీర్మానములు గావింపబడినను భయంకర యుద్ధసామగ్రిసంఖ్య యించుకేనియు తగ్గియుండలేదని, ౧౯౩౧ డిశెంబరు ౧౩-వ తేదీన సెంట్‌పాల్సు కెతీడ్రల్‌లో ఆర్చిబిషప్ ఉపన్యసించుచు తెలిపియున్న విషయమునుబట్టి యీ సభాప్రయత్న ఫలితముగ నేమియు జరిగి యుండలేదని స్పష్టమగుచున్నది.

ఆయుధములెట్లు పెరిగిపోవుచున్నవో, రణకౌశల విధానములయందేయేమార్పులు ఒనగూడుచున్నవియో విశదీకరింపబడియున్నాము. ఈ సందర్భమున ౧౦-౧-౩౨ వ తేదీనాటి 'అబ్జర్వర్' పత్రికలో జె. యల్. గార్విన్ గారు వ్రాసిన వ్యాసమందలి యీ క్రింది యంశమెంతయు గమనార్హమైయున్నది.—

"కెల్లాగుసంధిపత్రము బయలుదేరియుండినను, నానారాష్ట్రసమాఖ్యయొక్క నిర్ణయమొకప్రక్క యుండినను మునుపటికన్నను ప్రాణములనుదీయు యుద్ధయంత్రములును సామగ్రియు నేడెక్కువగ నున్నవి. నిరుద్యోగసమస్య అనుపమానమై భయంకరాకృతికి పెరిగిపోయియుండిన యీసమయమున యుద్ధశాఖలు బ్రహ్మాండమగు విపరీతపు వ్యయసహాయమున సాగింపబడుచున్నవి. గడచినతరముల వారలూహించియైనయుండజాల నంతటి తీవ్రభీభత్సమును, విధ్వంసమును ఒనర్పగల భయంకరసామగ్రియంతయును నేడు పెంచబడియున్నది. ఈ సామగ్రియంతయు, యీ యాయుధములన్నియును అమాయికలగు స్త్రీలయొక్కయు పాలబుగ్గలుగల బిడ్డలయొక్కయు ప్రాణములను తీయునుగదా!"

ఇంక నీయుద్ధసన్నాహములకగుచున్న ఖర్చులగురించి యించుక యోచింతము మొత్తముప్రపంచమున వత్సరమునకు యుద్ధసంబంధమగు ఖర్చులుగ ౯౦౦,౦౦౦,౦౦౦ పౌనులు వ్యయమొనరింపబడుచున్నవి. ఈ మొత్తములో నూటికి ౬౦ వంతున యూరపునందును, ౨౦ వంతున అమెరికాయందును, మిగిలిన ౨౦ యు మిగిత ప్రపంచమందును ఖర్చగుచున్నది. యుద్ధపరికరములకుగాను అమెరికాసంయుక్త ప్రభుత్వము, బ్రిటన్, ఫ్రాంసు, ఇటలీ, జపానుప్రభుత్వము లాయాసంవత్సరములందీక్రింద చేర్కొనినంత ధనమును మొత్తముమీద వెచ్చించియున్నవి.—

౧౯౧౩ ... ... ౨౩౦,౦౦౦,౦౦౦ పౌనులు

౧౯౨౬ ... ... ౩౯౦,౦౦౦,౦౦౦ ,,

౧౯౩౦ ... ... ౫౭౦,౦౦౦,౦౦౦ ,,

శాంతికాలమగు గత పదివత్సరములలోనను యుద్ధపరికరములకుగాను బ్రిటను దేశము ౧,౦౦౦,౦౦౦,౦౦౦ పౌనులు వెచ్చించియున్నదనియు—వివరముగ తెలుప వలసివచ్చినచో యుద్ధసామగ్రిక్రింద నిముషమునకు ౨౦౦ పౌనుల వంతున వెచ్చింపబడియున్నదనియు, కాంట్రబరీ ఆర్చిబిషప్ తెలిపియున్నయట్లుగ ౧౬-౧౨-౩౨ వ తేదీ నాటి "మాంచెస్టర్ గార్డియన్"లో ప్రకటింపబడియున్నది.

భీభత్సమొనరించుటకును భయంకరయుద్ధములను సాగించుటకును తగిన అభివృద్ధియు నిర్మాణములును గావింపబడినవి. యుద్ధయంత్రములు బ్రహ్మాండముగ పెంచి వేయబడియున్నవి.

అమెరికా, బ్రిటన్, ఫ్రాంసులందలి యుద్ధమున కుపకరించు వాయువిమానములసంఖ్య ఒకయేడాదికన్న యింకొకయేడాది యెక్కువగ పెరిగిపోవుచున్నది.—

౧౯౨౩ ... ... ౨౨౦౦ విమానములు

౧౯౨౬ ... ... ౧౯౦౦ ,,

౩౦౨౯ ... ... ౫౨౦౦ ,,

ఈ వాయువిమానములయొక్క శీఘ్రగమనశక్తి యేవిధముగ పెంచివేయబడుచున్నదో ౨౩-౬-౩౦ వ తేదీనాటి డెయిలీవర్కర్ ("Daily worker") పత్రికవలన తెలియుచున్నది.


౧౯౧౮ లో బాంబులనువేయు బరువగువిమానములు గంటకు ౯౪ మైళ్ళ వేగముతో ప్రయాణమొనరించెడివి. నేడన్ననో స్కౌటింగ్ విమానములు గంటకు ౧౨౫ మైళ్ళవడితోడను, ప్రధాన యుద్ధవిమానములు ౧౪౨ మైళ్ళవడిగను ప్రయాణమొనరించుచున్నవి. గతవత్సరము నిర్మింపబడిన విమానములు గంటకు ౨౧౯ మైళ్ళ వేగముతో యెగురగలుగుచున్నవి. మునుపటి విమానములు ౧౦ నిముసములలో ౧౫౦౦౦ అడుగుల యెత్తున కెగరగలుగుచో నేటివిమానము లాయెత్తునకు ౭ నిముసములకాలములోననే యెగురగలుగుచున్నవి. బాంబులు వేయుటకుపయోగించు విమానములు నేడు ౩౦,౦౦౦ అడుగులయెత్తున కెగురగలుగుచున్నవనియు నగరములను

అగ్నిమయమొనరింపగల నూతనవిధానపు ౫౦౦ బాంబులను ఒకవిమానముతీసికొని వెళ్ళగలదనియు నాలుగైదు వాయువిమానములు ఒక్కమారుగ బాంబులను విడచుటకు పూనుకొన్నచో వాటివలన నుదయించుమంటల నార్పుటకు అవకాశమేయుండదనియు తెలియుచున్నది. అట్టి పరిస్థితులలో మంటలనార్పగలనీరే నిప్పును మరింత వ్యాప్తించుటకు సాయపడుస్థితికి రాగలదనియు తెలియుచున్నది.

పాశ్చాత్యశిల్పులును కర్మకారులును యింతతీవ్రముగ పాటువడుచుండగ రసాయన శాస్త్రజ్ఞులూరకొందురా? వారు నూతనములగు విషవాయువులను కనిపెట్టుటకుగాను ప్రయత్నించుచున్నారు. అమెరికాలో ౨౦౦ మంది రసాయన పరిశోధకులు నూతన విషవాయువులకై దివారాత్రములు తంటాలుపడుచున్నారు. ముందు జరుగబోవు క్రొత్తయుద్ధమునకుగాను విషమును, విషవాయువులను తయారుచేయుటకుగాను యేడాదికి ౨౦౦,౦౦౦ పౌనులచొప్పున బ్రిటను వెచ్చించుచున్నది.

తుపాకులు మునుపటికన్న యెక్కుడుమారులు పేలగలుగుచున్నవి. మిషను తుపాకుల వడియుతీవ్రతయు పెంచివేయబడియున్నది. గుట్టలమీద పరుగిడుచు శత్రు నగరముల ధ్వంసమొనరించు Tanks యొక్క 'యేనుగశక్తి' విపరీతముగ పెంచివేయబడినది.

పరిస్థితులిటులున్నవి; ప్రయత్నము లిటులున్నవి. ఇంక ఆయుధ విసర్జనమన నమ్మువారెవ్వరు? ఇంకను ప్రపంచమందలి సామ్రాజ్యవాదులు (Imperialists) కపటనాటకము నెంతకాలము సాగించెదరో!



# కబీరు సుభాషితములు.

## ౩

నేడు నీవొనరింప వీలుగలకార్యమును రేపొనరింపవచ్చునని విడువకుము. ఏ క్షణమం దేమిజరుగునో నీవెరుంగజాలవు. మృత్యువు యేక్షణమందు నిన్నెదుర్కొనునో, నీయూహలన్నియు యేరీతిని తలక్రిందులగునో నీవెరుంగవు. కాన నేడు తలచినపనిని నేడొనరింపగలపనిని నేడేచేయుము.

* *

'కలకలలాడుచు వికసించి సువాసనల వెదచల్లిన కుసుమములు వృక్షశాఖల నుండి త్రుంపివేయబడినవి; రేపటిదినము మాకుకూడ నాగతియే రాగలదు' అని తోటమాలినిచూచి విడువనున్న మొగ్గలు విలపించినవి.

* * *

ఒకరువచ్చిన యింకొకరు మాయమయ్యెదరను సత్యమును మీ రెరుంగుదురా? అని క్రొత్తగ జననమందిన చిగురుటాకులకు వృక్షము తెలియజెప్పెను.

* * *

పిండి విసరుచున్న తిరుగలిరాళ్ళచలనమును గమనించి కబీరు కంటతడిపెట్టెను. ఈ రెండురాళ్ళ నడుమను చిక్కిన దెవ్వరును నలుగకుండ తప్పించుకొనజాలరు. (రెండురాళ్ళను ఆకసము భూమియునను అర్థము.)

* * *

పంచేంద్రియముల నణంచిపట్టి తన యధీనమం దుంచుకొన్నవాడే మహాయోధుడు.

* * *

నిజమగు యోధుడు యుద్ధరంగము నెట్టిపరిస్థితులందేనియు విడువడు. ఎంతటి భయంకర రంగములందేనియు. ఆతడు పోరాడుచునే యుండునుగాని ఆ క్షేత్రమును వీడడు. జీవితముమీద ఆసగాని మృత్యుభయముగాని ఆతని హృదయమును చలింపజేయలేవు.

* * *

సాధుపుంగవుడు, నిజమగుయోధుడు, సతి కెనయగువ్యక్తులు ముల్లోకములను వెతకినను కానరారు. వారిపదములు కాలుమోపుట కొకించుక యెడము మాత్రముగల పర్వతశిఖరములమీద నున్నవి. ఏమాత్రము తప్పటడుగు నిడినను బ్రహ్మాండమగు భయంకరాగాధమే వారి యెదుటనుండును.

సదాదర్శములు గలవారలు తమ కార్యాచరణమందు అశువులు పోవు పరిస్థితులేర్పడినను చింతగుందరు. నిజమగు యోధుడు తన శిరము తెగి నేలవ్రాలునని నను వెనుకంజ వేయడు. దాత తన శిరిపోవుచున్నదనినను చాచిన చేయిని వెనుకకు లాగడు. భర్తృసేవాపరాయణయగు సతీతిలకము ఆతనికై ప్రాణము లొసంగ వలసివచ్చినను చింతిలదు.

* * *

బానిసత్వమున ప్రపంచము బంధింపబడినది కాని సాధుసత్తముడు స్వేచ్ఛాచారి. బుద్ధికుశలతయను ఖడ్గముచే నాతడు ప్రపంచపాశములను తెగగొట్టుటయె గాక యితరులనుకూడ బంధనలనుండి తప్పించును.

* * *

బాధయనునది అందరికి నొక్కటియె యని బుద్ధిహీనుడెరుంగడు. అటులగాకున్న జంతువుల కంఠముల గోయునాతడు తనకంఠమునే కత్తిరించుకొనుట వలన స్వర్గమున కేలపో ప్రయత్నింపడు!

* * *

ఇతరులయొక్క బాధలనెరింగినవారలు ఉత్తమపురుషులు. ఇతరుల బాధల నెరుంగనివారు కటిక కసాయిలె.

* * *

తమ కాలమును విద్యాసముపార్జనమందు గడపెడువారు చాలమంది యుందురుకాని జ్ఞానమును చాల తక్కువమందియే సంపాదింపగలిగెదరు. పవిత్ర ప్రేమవాక్యమును నేర్వగలిగిన యాతడు జ్ఞాని కాగలడు.

* * *

ఆశ మాయమగుచో ఆవేదన యుండదు. ఎద్దానినిగాని ఆశింపనివారు ధనవంతులలో ధనవంతులు.

* * *

నీ వొకరి కుత్తుకను తెగగోయునెడల నీకుత్తుకకై మరియొక ఖడ్గము వేచియే యుండునని యెరుంగుము.

* * *

హృదయమున జాలిని గలిగియుండుము. నీవేల క్రౌర్యమును పెంపొందించుకొనెదవు? ఏనుగనుండి చీమవరకును గల ప్రాణికోటియంతయు ప్రకృతిభాగమువలె.

* * *

పురుషుడు యితరుల లోపములను గాంచి విమర్శించుచుండునే గాని తరుగకుండ వ్యాప్తినందియుండు తనలోపముల నించుకేనియు తలంపడు.

* * *

వృక్షము బీజములోనను, బీజము వృక్షములోనను ఉన్నయట్టులే బ్రహ్మము లోన ప్రపంచమున్నది.

* * *

వ్యక్తిఆత్మయు బ్రహ్మమును వేరుకాదు. కుండయుకుండమున్నను, స్వర్ణమును

స్వర్ణభూషణములు, నీటినురుగయు కెరటమును యెట్టులొక్కటియో అట్టులే బ్రహ్మమును ఆత్మయునున్నవి.

* * *

నిరాడంబరమగు సామాన్యాహారము, పవిత్ర జలములనేగాని సంతృప్తి నొందుము. ఇతరులయొక్క షడ్రసోపేతమగు భోజనముల నాశింపకుము.

* * *

భంగు, పొగాకు, నల్లమందు యీ పదార్థములు కలియుగమున భీభత్స పరిస్థితులను కలిగింపగల మృత్యుదూతలు; యీ దూతల యాజమాన్యమున పురుషులు చాల యిడుములు గుడిచెదరు.

* * *

మూగవాడు చక్కెరను తిని దాని రుచిని వాక్కుమూలమున తెలుపజాలడు. అదేవిధమున ఆత్మపరిజ్ఞాన ముదయించినను సంస్కారములేని మానవుడు దానిని గ్రహింపజాలకున్నాడు.

* * *

పంచదారయు పంచదారబొమ్మలును ఒక్కటియెగాని వాటిని రెండు వేరువేరు నామములతో పిలుచుచున్నావు. నామము వలననే ఏనుగు, గుఱ్ఱము మున్నగు జంతుజాలము వేరగుచున్నది కాని అంతయు నొక్కటియె.

* * *


ఇనుమంతయు నొక్కటియెయని కబీరు చెప్పుచున్నాడు. దానిని తయారు చేయు విధానమే వాటివాటి గుణములను ఉపయోగములను నిర్ణయించుచున్నది. ఖడ్గముయొక్క వేటును తప్పించు యోధుని కవచమును, ఖడ్గమును ఒకేలోహముతోనే చేయబడినవి.

* * *

నీపదములకడ పడియుండు గడ్డిపోచనేనియు నిరసింపవలదు; నిందించవలదు. ఆ చిన్నగడ్డిపోచయే గాలిసహాయమున యెగిరి నీకంటబడి చాలబాధను కలిగింపగలదు.


* * *

సముద్రమొక తరంగమును తీరమునకు విసరినది. దానితో ముత్తియములు తీరమునకు వచ్చిపడినవి. సముద్రపు గద్దకు ఆముత్తియముల విలువ యేమి తెలియును? అట విహరించు హంసకా ముత్తియములానందము గొలుపగలవు.



భారత సౌభాగ్య సాధనలు.

# శృంగార రసాధి దేవతల కేశపాశములు.




స్త్రీలకు అందాలమీద యెక్కువప్రీతి. అనేకవిధముల వస్త్రములనెట్లు ధరిస్తూ వున్నారో అదేవిధంగా జుట్టుకట్లుకూడా రకరకాలుగా యేర్పాటు చేసుకుంటున్నారు.

# దేశదిమ్మరి.

దొంగతనాలలో అనేకరకాలువున్నవి. సాధారణంగా దరిద్రం యెక్కువఅయి దారికనబడని సమయాన్ని బలహీనమైన మనస్సుకలవాళ్లు దొంగతనాలు చేస్తారు. అవసరముపట్టి దొంగతనాలు చేసేవాళ్ళను టాల్స్టాయివంటివాళ్లు, కబీరుదాసువంటివాళ్లను న్యాయవర్తనులని సమర్థిస్తారు. బలమైన అవసరము వుండడముచేతనే వాళ్లు దొంగతనంచేశారు కాని వృత్తినేచేయలేదని ఆ మహనీయులు వాదిస్తారు.

కాని, అన్నీవుండగానే దొంగతనాలుచేశేవాళ్ళని, అన్నదమ్ములను మోసంచేశేవాళ్లని శిక్షించకుండా విడవవలెనని చెప్పేవాళ్లు చాలాతక్కువ. నేనెరుగుదును ఒక నాయకుడనుకునేవాణ్ణి, అతని పేరెందుకు లెండి యిక్కడ వ్రాయడం. వాళ్ల తండ్రి యెలాగో వొకలాగు లక్షరూపాయలు రంగూను వ్యాపారంవల్ల సంపాదించి చనిపోయాడు. ఆడబ్బు యింక మనదొంగ నాయకుడి హస్తాలలో చిక్కింది. తల్లికి తిండిపెట్టకుండా మాడుస్తూ బ్రతికివుండగానే ప్రాణాలుతీయడానికి ప్రయత్నించాడు. ఆ యిల్లాలిని అపరిమితమైన అవస్తలుపెట్టాడు. ఆ తరవాత తమ్ముళ్లు చిన్నవాళ్లుగా—వాళ్ల కళ్లల్లో ఖుంతకారంకొట్టి డబ్బంతా దొంగిలించడానికి చూచాడు, కాని అది సాధ్యంకాలేదు. ఐనా సాధించి తండ్రి గడించిన ధనంలో చాలాభాగం ముండలకు, కోర్టులకుపోసి ఆఖరుకు తమ్ముళ్ళకు మొండిచెయ్యిచూపి దొంగలాగు బయటపడ్డాడు. వీడొకనాయకుడట. ఆసంబంధీకులకు యీ దొంగనాయకుని రామాయణం తెలుస్తుంది.

ఇటువంటివాళ్ళను టాల్స్టాయిలాంటివాళ్లు కూడా కనికరించక కొరతవెయ్యమంటారు. అరవదేశంలో చెప్పేటట్టుగా యిటువంటి సాపాటురాముళ్లు దొంగరాముళ్లు యిప్పుడు యెక్కువగా వున్నారు.

వీళ్లుగాక ఆటగా దొంగతనాలు చేసేవాళ్లు కొందరు వున్నారు. వాళ్లు ధనవంతులేకాని హోటళ్ళలోని కప్పులు, సాసర్లు, గరిటెలువగయిరాలను దొంగిలిస్తూవుంటారు. ;ఇటువంటి స్త్రీపురుషుల సంఖ్య ఇంగ్లాండులో యెక్కువ అవుతూవున్నట్టుగా "సండే ఎక్స్ప్రెస్" పత్రిక ప్రకటించింది.

ధనవంతుడైన ఒక ప్రభువు (Lord) ఒకనాడు ద్రాక్షారసంత్రాగే గిన్నెను పొడుగాటి కోటుమడతలలోపెట్టుకొని యెత్తుకుపోతూవున్నాట్ట, అదిచూచికూడా హోటలు యజమాని వూరుకోవలసివచ్చింది. ఆతడు తరుచు ఆ హోటలుకు వస్తువుండేవాడు, అతనివల్ల ఆ యజమానికి రాబడివుంది, ఆకారణంచేత యీ చిల్లర దొంగతనం బయటబడిపోతే అవమానితుడైన ఆ ప్రభువు మర్నాడునుంచి రాడేమో అనే భయంచేత అతను వూరుకున్నాడు యేమీ అనకుండా. ఇప్పుడు యీ దొంగతనాలు యెక్కువ అవుతూవుండడంచేత పెద్దపెద్ద హోటళ్ళలో ప్రత్యేకంగా పరిశోధకు లేర్పాటు చేయబడ్డారు. సాసర్లు, కప్పులు, గరిటెలు దొంగలించేవాళ్ళను కనిపెడుతూ వుండడమే వీళ్ళపని.

మగవాళ్ళలోనేగాక ఆడవాళ్ళలోకూడా యిటువంటి అలవాటువున్నదని తెలుస్తూవుంది. ముత్తెపుబొత్తాములు, సూదులు, అల్లికదారాలు దొంగ

లించే అలవాటు ధనవంతుల యిండ్లలోని కొందరు స్త్రీలకువుందని వొక లండను దుకాణదారు పత్రికావిలేఖరితో చెప్పాడట!

... ... ...

ఇటువంటిబుద్ధి మన ఇండియాలోను, మనరాష్ట్రంలోను కూడావుంది. మదరాసులోని వొక స్వదేశీవస్తువిక్రయశాలలో పనిచేసే ఆయన యిలాగు చెప్పాడు.

"అదేమి చిత్రమో కానండి పెద్దపెద్ద వాళ్ళు చిల్లరవస్తువులు దొంగిలిస్తూవుంటారు 50 యేళ్ళు లాయరొకాయన వారానికి ఒకటి రెండు మారులు మా దుకాణానికి వస్తూవుంటేవాడు, ఆయన అటూ యిటూ తిరిగి వచ్చినప్పుడల్లా అర్ధణావో అణావో ఖరీదుచేసేకలమో, పెన్సిలో దొంగిలించుకు పోతూవుంటాడు. ఇంకొకణ్ని యెరుగుదును, ఆయన నెలకు అధమం యేభై, అరవైరూపాయల సామాను కొంటూవుంటాడు, ఆయన కాఫీపాట్లూ లుతప్ప మరేమీదొంగిలించడు. వచ్చాడంటే వొక కాఫీపాట్లను చల్లగా సంగ్రహించుకు పోయాడన్నమాటే. ఇంకొకాయన్ని యెరుగుదును,ఆయనకు నెలకు 2 వందలజీతం, ఆయన షాపుచూచినట్టుగా చూచి వివేకానందస్వామి గ్రంథమొకటి సంగ్రహించి చల్లగా జారాడు. నేను ఆయిన్ని వెంటాడా, కొంతదూరం వెళ్లాక, ఆ పుస్తకముమీద తన పేరు వ్రాసుకున్నాడు."

దీన్నిబట్టి వీళ్ళతరహా యెటువంటిదని నిర్ణయించడమో తెలియడములేదు. ఇదివొక జాడ్యమంటారా లేక ఆట అంటారా?

* * *

రాష్ట్రీయశాసనసభలలో హడావుడి యెంతో జరుగుతూవున్నట్టుగా తరుచు తెలపబడుతూవుంది. అక్కడజరిగే అసలు కార్యక్రమం, మనసభ్యుల వర్తనము వగయిరా వివరంగా రిపోర్టు అయితే నాలుగైదు దినముల కార్యక్రమంచదివితే యింక యెవ్వరూ ఆ సభల వివరములకోసం ప్రాకులాడరు. ఎందుకంటారా సభ్యులు అనేకతరహాలుగా వర్తిస్తూవుంటారు. కొంతమంది శాసనసభల మర్యాదలు తెలుసుకోకుండా అయోమయంగా వర్తిస్తారు. కొందరు ఉపయోగపడనటువంటి చొప్పదంటు ప్రశ్నలు పంపుతూవుంటారు. అందులో వొకటి కూడా పనికివచ్చేదేవుండదు. అందువల్ల శాసనసభ కార్యదర్శి లేక ఆయనక్రింద గుమాస్తాలో వాటిని సాధ్యమైనంతవరకు అచ్చులిస్టులలో చేర్చ ప్రయత్నిస్తాడుకాని పనికివచ్చేవి నాలుగైదు కూడా కనపడనికారణాన తప్పదు కనుకయే వొకటి రెండో అట్టేబెట్టి మిగతవి త్రోసివేస్తాడు. దీన్నిబట్టి యేదో చేస్తూవున్నట్టుగా కనపడడమే ప్రధానంగాని కార్యం సాధించడముతో పనిలేదు వీళ్ళకని తేలుతుంది. మరికొందరు ఏదోప్రశ్న పంపడం ఆ ప్రశ్న విషయమగు చర్చావకాశం వచ్చేసరికి చల్లగా సభనుండిజారడం, మామూలుంది. మరికొందరు ఐదేసి నిముషాలకూ సభలోకి వస్తూవుండడమూ మళ్ళీ బయటకు వెళ్తూవుండడము మామూలు యిదేవాళ్ళపని. వీళ్ళంతా యెందుకయ్యా అక్కడకుపోయి కూచుంటారు? —అగ్నిహోత్రుడు.

# మృత్యుదేవత ప్రళయతాండవము.

(కొనఊపిరిగల మానవకళేబరములు.)

పెట్టుబడిదారుల ధనతృష్ణయొక్క ఫలితముగ పెద్దపెద్ద నగరములయందు నిరుద్యోగసమస్య పెచ్చుపెరిగిపోవుచున్నది. అందువలన మృత్యువులు, ఆత్మహత్యలు, జాడ్యములు, కూనీలు, దుఃఖజీవనములు విపరీతముగ పెరిగిపోవుచున్నవి. ఆ కారణమున పెద్దనగరములు ప్రత్యక్షనరకములగుచున్నవి.

ఆస్ట్రియాదేశమందలి మోటారుపరిశ్రమకు నిలయమగు 'స్టిర్' నగరము వంకనొకమారు దృష్టిని పోనిచ్చుచో కానుపించెడు దృశ్యమేమి? వినబడుశబ్దమేమి? ఆకసమంతటిని దట్టముగ ఆవరించియుండు పొడుగాటిగొట్టములనుండి వెలువడునల్లని పొగయొక్క మేఘజాలములా? హృదయములను బ్రద్దలుచేయగల-యంత్రసహాయముననేగాని యెత్త వీలులేని పెనుసుత్తుల యొక్క భయంకరశబ్దములా?—అవియన్నియు ఆ దినములందలి దృశ్యములు; శబ్దములు. నేడు కానుపించునవి వేరు దృశ్యములు; వినబడునవి వేరుశబ్దములు. ఆకసమునంటునటులున్న పెనుకర్మాగారములందలి పొగగొట్టములనుండి పొగవచ్చుటలేదు; ఇనుపదూలములను రేకులుగచేయగలసుత్తులు భయంకరశబ్దములను చేయుటలేదు. పొగరామానినది; సుత్తులు శాంతముగనున్నవి. నేడు కొనఊపిరితో యెముకలగూడులై ఆకలి దప్పుల కటమటించుచుండు వేలకొలది వ్యక్తులయొక్క భయంకరదృశ్యము, తల్లులు పిల్లలను, భార్యలు భర్తలను ఆకలిచే పీడించుకొనుచు అరచెడు మూల్గులయొక్క భయంకరరోదనములు: యివియే నేడా మహానగరమును చూడనేగిన యాత్రికుడు చూడగలదృశ్యములు; వినగలశబ్దములు. 'స్టిర్' నగరము 22000 జనులున్నారు. వీరిలో 11000 మంది నిరాధారులై భయంకరమగు కాటకమున జిక్కియున్నారు. గతవత్సరములో 3000 మంది ఆత్మహత్య గావించుకొనిరని వినినపాఠకుడు ఆనగరమున దారిద్ర్యదేవతసహాయమున మృత్యుదేవత యెంతటి భయంకర ప్రళయతాండవమును సాగించుచున్నదో గ్రహింపవచ్చును.

ఈ నగరమందలి కార్మికులు పనితనమందు ప్రఖ్యాతిగన్నారు. ఆకారణమున తక్కువ అవకాశములో చుట్టుప్రక్కల నగరములందలి విక్రయశాలల నన్నింటిని వేల

కొలది మోటార్లతో నింపివైచిరి. తత్ఫలితముగ పెట్టుబడిదారులు కోటీశ్వరులైరి, యంత్రాలయములు పనిచేయవలసిన యవసరలేకపోయినది. కార్మికులకు దారిద్ర్యము ప్రాప్తించినది.

కష్టపడి గౌరవజీవితమును గడపుచుండిన కార్మికకుటుంబములలో చాలభాగము వీధులవెంట బిచ్చమెత్తుకొని జీవింపవలసిన పరిస్థితులేర్పడినవి. అందువలన యీ నగరమే బిచ్చగాండ్రనగరమా యనిపించుచున్నది. ప్రతివీధుల కలయికకడను-వెన్నున కంటుకొనిపోయిన కడుపులుగల కార్మికబాలురు శుష్కించిన హస్తములను చాచి యాచించుచుండగ ప్రేక్షకుని హృదయమట్టులే కృంగిపోవును. 'స్టిర్' నగరాధ్యక్షుని యిటీవలి ఉపన్యాసముబట్టి నగరమునగల ప్రతినూరుమంది బాలురలోనను 90 మందికి దినమున ఒకపూర్తి భోజనమేనియు లేదని తెలియుచున్నది. వృద్ధులకు యాచించుటయే వృత్తియైనది. చినిగిపోయిన గుడ్డప్రేలికలు శరీరములకు చుట్టుకొని లోతుపోయిన కనులతో, వడంకుచున్న దీర్ఘహస్తములతో-యెండి వాడిపత్తులైయున్న బిడ్డలతో దారిద్ర్యదేవతానిర్బంధజీవనశకటములై కన్పట్టు స్త్రీలు వీధులవెంట తిరుగుచుండుట ఘోరము. పురపాలకసంఘయాజమాన్యమున నిర్వహింపబడు నిరుపేదలగృహమున 328 మంది వృద్ధులున్నారు. అట లభించు తగ్గింపుఆహారములతో క్షుత్తుతీరమి ఆ మూడుకాళ్ళ ముదుసలులు యాచనకై వీధులబడవలసివచ్చుచున్నది.

ఇంక కార్మికకుటుంబములు నివశించునవి గృహములుకావు;- అవి ప్రత్యక్షనరకమందిరములే. మోటుచెక్కలతో చేయబడిన ఆచిన్నిగదులందు కర్రబల్లలమీద పరచుట కొక గుడ్డయైనను లేకుండ ఆ దారిద్ర్య కార్మికకుటుంబములవారు జీవించుచున్నారు. మూడుకొయ్యబల్లలమీద పండ్రెండు ప్రాణులుపరుండుట! ఎంతఘోరము!! కొన్నిగదులలో అందరును ఆ యెముకల కొరికెడు చలిలో వట్టిగడ్డిమీదపరుందురు. తల్లిదండ్రులప్రక్కనే వయసువచ్చిన బాలబాలికలు వరుసగ పరుండుచున్నారు. ఆకలిని సాధ్యమగునంతవరకు మరచుటకుగాను పాపము వారు దీర్ఘకాలము నిదురపో ప్రయత్నించుచుందురు. ఒక గదిలో తన నలువురు బిడ్డలయెదుటనే యెట్టి మరుగును లేకుండనే చలిలో తల్లి ప్రసవించవలసివచ్చినది. ఒకస్త్రీ తన యిరువురు పుత్రికల యెదుటనే విసముద్రావి ప్రాణము తీసికొనవలసివచ్చెను. ఆత్మహత్య కావించుకొందమన్నను ఆస్త్రీకి అనుకూలమగు ప్రదేశములేకపోయెగా! కొన్ని మానవావాసముల చుట్టును, నడుమను మురుకునీటికాల్వలు ప్రవహించుచున్నవి.

స్టిర్ నగరము కుక్కలకు ప్రసిద్ధి. ఆ నగరవాసులు వందలకొలది కుక్కలను పెంచెడివారు. ఆ పెంపుడు కుక్కలన్నియు నేడు యేమైనవి? ఆకుక్కలేమైనవో ప్రతికుటుంబమును యెరుంగునుకాని యెవ్వరును వెలికిమాత్రము పలుకరు. తినుట కేమియు లేని కుటుంబములు కడకు క్షుద్బాధ నుపశమింపజేసికొనుటకుగాను పాపము కడకు చేతులార పెంచియుండిన కుక్కలనుచంపి వాటిమాంసమును పచనమొనరించితినియుండిరి. ఈ విషాదఘాతుకాంశము ఆనగరవాసులెల్ల రెరింగిన ఘోరరహస్యము.

ఇంక పురపాలకసంఘమన్ననో అప్పులపాలై దివాలా దీసియున్నదనవచ్చును. ఐనను వివాహ విచ్ఛేదకారణమున నేమి, మరేకారణముననేమి మాతాపితృవిహీనులగు 1100 బిడ్డలను యెదో యొకవిధమున పోషించుచున్నది.

నగరవాసులయొక్క ఆరోగ్యమింక చెప్పనలవిగానియంతటి అధోగతిపాలై యున్నది. మాంసాహారులగు నానగరవాసుల బిడ్డలలో కొందరు మాంసముభుజించుట యననేమియో యెరుంగనివారలెందరోకలరు. పాఠశాలలందుండు విద్యార్థులందరును అస్థిపంజరములనుట యెంతమాత్రము అతిశయోక్తి కాదని డాక్టర్ పైమిస్ కెరన్ గారు తెలిపియున్నారు. ఈపరిస్థితులలో విద్యార్థులయొక్క విద్యాసముపార్జనాశక్తి యెంతలోటువడియుండునో వివరించి వ్రాయనవసరములేదు. పాఠశాలకువచ్చు బాలురలో సగముమందికి కట్టుకొనుటకు గుడ్డలులేనికారణమున పాఠశాలకు రాజాలకున్నారనికూడ తెలియుచున్నది. నేడు కర్మాగారములందు 1,700 మంది మాత్రము పని చేయుచున్నారుకాని మిగత 15,000 మంది కార్మికులును చేయునదేమి?

దినమునకు 3‍36 మందికి ఒకపూట కొంత యాహారము ఒక పెద్ద కర్మాగార యాజమాన్యమున సాగింపబడుచున్న భోజనశాలయందు దియ్యబడుచున్నది. ఒక్కొక్కరికిని కొంచెము కాబేజ్ పులుసును కొంచము రొట్టెముక్కయు నియ్యబడును. నిజము చెప్పవలసివచ్చిన ఆహారమొక చిన్న బాలునకుమాత్రమే సరిపోవును. కాని అచ్చటకు వచ్చు వారిలో కొందరాకొలది యాహారములోనను సగమే తా మారగించి మిగిలించిన సగమును యింటికడనున్న భార్యాబిడ్డలకై కొంపోవుచుందురు. ఇటులు మిగిలించి హారమునుతీసికొనిపోవువారిలో నొకడు యింటగల నలువురు బిడ్డలకును తనభార్యకును ఆహారము నివ్వవలయునని ఒక పత్రికావిలేఖరితో చెప్పెను. యాచకుడైన యాతడా యాహారమును తీసికొనివెళ్లుచుండగ అతనిదారినరికట్టి కొంతమంది వెన్నునకంటి యుండిన కడుపులనుచూపుచు అందుండి తమకు కొంత యియ్యవలసినదిగ యాచింప దొడగిరి! హా! యాచకుని యాచించుటయన ఆ దేశమందలి పరిస్థితు లెటులున్నవో!

ఆహా! స్టీర్ నదీతీరమున ప్రకృతిసౌందర్యమయమగు ప్రదేశమధ్యమున నమరియున్న 'స్టిర్' నగరమందు 22,000 మందియుండుట—అందులో 11,000 మంది యాచకులగుట—15,000 మంది ఆకలిదప్పుల అటమటించి పోవుచుండుట—18,000 మంది నిరాధారులై శుష్కించిపోవుచుండుట—దివారాత్రములు విసుగు విరామములు లేక పనిచేయుచుండిన బ్రహ్మాండమగు కర్మాగారములు పనిపాటలు లేకుండ నిశ్శబ్దమయమై యుండుట హా! పారిశ్రామికనిధియని పేరువడసిన 'స్టిర్' నగరము నరకకూపముక్రింద ఒక్కమారుగా మారిపోవుట కేమికారణమని యెదరు?—కార్మికులా! కర్మాగారములా లేక కాలమా?

స్టిర్ నగరము నేడు భయోత్పాత కారణమైనది. మునుపటికివలె నేడానగరమును చూచుట కేరును పోరాదు; క్షామము, ఆకలి, దిగంబరత్వమున కెనయగు శిథిల జీర్ణవసనధారణము—శుష్కదేహములు—యింతకన్న నేమియు చూడజాలము. చూచియు నేమియు చేయజాలము. కాని దీనికంతకును కారణమేమనియెడు ప్రశ్నమాత్రము హృదయమును కలతపరచుచుండును.

పాఠకు లాలోకించు కాలోచించు వెడల కారణములొకటి వెనుకనొకటిగ వారికే గోచరము కాగలవు.

స్టిర్ నగర భీభత్సదారిద్ర్యమునకు నిరుద్యోగసమస్య కారణము. నిరుద్యోగసమస్య బయలుదేరుటకు కర్మాగారములు వారములో అవసరమగు నన్నిగంటలకెగాక యెక్కువకాలము పనిచేయుటయె కారణము. కార్మికులు దీర్ఘకాలము పనిచేయుటకు పెట్టుబడిదారుయొక్క అంతము లేని ధనాశయే కారణము. దీనినిబట్టి కార్మికుల నష్టములకు పెట్టుబడిదారులే కారణమని స్పష్టమగుచున్నది.

కార్మికులకష్టములను తొలగించుటకు దానములు, సహాయనిధులు అవసరమనియు తన్మూలమున కార్మికులకు సుఖమొనగూడగలదనియు కొందరు తలంచుచున్నారు కాని దానధర్మములు కార్మికుల నెంతకాలము సుఖవంతులుగ చేయగలవు? అది సరియగు ఆలోచన కాజాలదు కార్మికులయొక్క కష్టము లాలోచించి వారియొక్క సుఖమును ధనార్జనావిధానములో సరిసమానముగ చూచుచుండువిధానము అమలు నందుంచుటయే నివారణోపాయము. ఈ పద్ధతినే సోషలిజమందురు.

—o—

# స్వర్గీయ అన్నపూర్ణాదేవి.

(శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ.)

అసమానదేశభక్తి, అద్భుతత్యాగము, అసాధారణకార్యదీక్ష, వివిధ భాషాపాండిత్యము, అల్పవయసుననే చూపి ఆంధ్రదేశమునకే కాక యావద్భారతదేశమునకు నత్యంత ప్రశంసాపాత్రురాలయి, శ్రీ మహాత్మ గాంధీగారివలన గూడ హిందూదేశమునందు తనకుగల పుత్రికారత్నములలో యువతీయువకుల కనుకరణీయమగు జీవితాదర్శములు గలదని శ్లాఘింపబడిన అత్యుత్తమురాలు కీ॥ శే॥ మాగంటి అన్నపూర్ణాదేవి.

అన్నపూర్ణాదేవి ౧౯౦౦ సం॥ మార్చి 3-వ తేదీన ఏలూరు వాస్తవ్యులగు శ్రీ కలగర రామస్వామి చౌదరిగారికిని, శ్రీ పిచ్చమ్మగారికిని ఏకపుత్రికయై జన్మించెను. అన్నపూర్ణ జీవితము చెప్పుటకు ముందు ఆమె తలిదండ్రులను గూర్చి చెప్పుట అప్రస్తుతముగాదు. సామాన్యముగా తలిదండ్రులే బిడ్డల కీర్త్యున్నతులకు కారణులని మనలో ననుశ్రుతమైన వాడుక. ఏమహోత్కృష్ట చారిత్రమును దిలకించినను ఇది కొంత సత్యముగా కన్పట్టకమానదు. అట్టి యుత్తమములలో నీదంపతులొకరు. వారు తొలుతనుండి స్త్రీవిద్య, దేశోన్నతి, నిమ్నజాత్యుద్ధరణము మొదలగు విషయములయందధికాదరముగల సంస్కారప్రియులు, క్రియాపరులు, వివేకశీలురు అందుచే సాధుపిల్లయనిన అయోగ్య యనుకొను తలిదండ్రులవలెగాక, వీరు తమ గారాబుబిడ్డను గొప్పవిద్యావతిగా జేసి, స్త్రీజన్మ ఎంత ఉత్కృష్టమో నిరూపింప నీశ్వరుడవకాశ మిచ్చెనని యానందించిరి. వీరివలె మాతాపితృధర్మమును శ్రేష్టముగ నిర్వర్తించువారరుదు.

అన్నపూర్ణ తలిదండ్రుల ఉత్తమ విద్యాశిక్షణమున ఏలూరులో శిశుతరగతులు ముగించి, గుంటూరు మిషన్ బాలికా పాఠశాలలో రెండేండ్లు చదివెను. పిమ్మట మిత్రుల ప్రోత్సాహముచే వారామెను కలకత్తాకుబంప నిశ్చయించిరి. కాని రామస్వామిగారు భాగ్యవంతులుగారు. అన్నపూర్ణ తాత లుభయులు లక్షాధికారులే. రామస్వామిగారు ప్రాజ్ఞులగుసరికే వారి సంపద పూర్వాపహృతమైనది. అయినను స్వతంత్రజీవనాభిలాషులగుట వ్యాపారముచే ౧౧ రూపాయలు తండ్రియు, కుట్టుమిషన్ పనిచే ౫ రూపాయలు తల్లియు నిచ్చి పూర్ణాదేవి విద్యాపూర్తిచేయ నిశ్చయించిరి. ౧౯౧౧ లో కలకత్తా గొంపోయి సుప్రసిద్ధ బ్రాహ్మమత ప్రచారకులగు శ్రీ హేమచంద్ర సర్కారుగారి "బ్రాహ్మబాలికా పాఠశాలలో" మొదటిఫారములో చేర్చిరి. ఆకాలమున నట ఆంధ్ర విద్యార్థినులులేరు; సర్కారుగారికి దత్తపుత్రికవలెనున్న శకుంతలాదేవియే తోడి తెలుగుబాలిక.

అన్నపూర్ణ అక్కడ ౫-వ ఫారంవరకు చదివి మంచి పాండిత్యము, విజ్ఞానము నార్జించెను. ఆమెకు ఉగ్గుపాలతో నలవడిన దేశభక్తి మహావృక్షము కాజొచ్చెను. ప్రాచీన భారతౌన్నత్యము నాలించి తన్మయత నొందెడిది. దేశమునకు ఆత్మత్యాగులయిన ధీరులకు ప్రాంజలి సల్పెడిది.

ప్రకృత దురవస్థకు కన్నీరు గురిసెడిది. పాశ్చాత్యుల యౌన్నత్యమునకు ముద మందెడిది. మహా మహుల చరిత్రలు సదాపఠనీయములు. దేశము నకు తనప్రాణ మర్పింపగలదో, లేదో, ఆత్మపరీక్ష గావించుకొనెడిది.

ఇంతలో ననారోగ్యము ప్రారంభించినందున నింటికి తిరిగివచ్చెను. పిమ్మట చెన్నపురిలో ప్రయివేటుగ చదివి స్కూలుఫయినలు పరీక్షనిచ్చెను. స్వతంత్రగ్రంథ రచనచే ధనార్జనచేసి విద్యాపూర్తి గావింపగోరి, ౧౯౧౪ లో "సీతారామము" అను రామాయణసంగ్రహము సర్వశ్రేష్ఠముగ విరచించెను. అది హైస్కూలు తరగతులకు పఠనీయమైనది. "నవ-వర్షస్వప్నము" సరళాదేవి కృత సాంఘికనవలను వంగభాషనుండి ఆంధ్రీకరించెను. సర్వజనసులభముగ శ్రీ విధుశేఖర శాస్త్రిగారిచే విరచింపబడిన "వివాహమంగళము" నను వదించెను.

౧౯౨౦ సం॥లో మేనమామయగు శ్రీ మాగంటి బాపినీడు, బి. ఎ. గారికి శ్రీ అన్నపూర్ణాదేవి గారికి మహా వైభవముతో ఏలూరున వివాహము జరిగినది. సంఘసంస్కారులకు మార్గదర్శకముగా స్వయంవర పద్ధతిని నీవివాహము జరుపబడెను. మంత్రములు తెలుగులో పురోహితులు బ్రాహ్మణేతర ప్రముఖులగు శ్రీ కౌసూరి వేంకటాచలపతయ్యగారు, ప్రేక్షకులు శ్రీ పాలపర్తి నరసింహము, ఆదిపూడి సోమనాథరావు, వంగబ్రాహ్మప్రముఖులగు శ్రీ ఉమేశ చంద్రవిద్యారత్న మహాశయ ప్రభృతులు. ప్రాచీన భారతస్వతంత్ర స్వయంవరలక్ష్మి మరల కనులపండువు గావించెను. సముజ్వలమగు నొక యుదాత్తస్పృహ సర్వాంగీణముగ నెల్లర నుత్తేజితుల నొనర్చి, హర్ష ప్రఫుల్లమానసముల జయజయధ్వానము సల్పించినది. "శ్రీయును, గుణమును, రూపము, ప్రాయము శుభలక్షణంబు, బాంధవవిద్యా శ్రేయముగల" పరస్పరానురాగము గల అనుకూలదాంపత్య మెవ్వరికి ముదావహము గాదు?

అన్నపూర్ణాదేవి యున్నతికి తలిదండ్రులవలెనే బాపినీయుడుగారును ముఖ్యులు. భర్తృధర్మమును శ్రేష్ఠముగ నిర్వర్తించిన యోగ్యులు. వారామె స్వాతంత్ర్యేచ్ఛల నెన్న డభ్యంతర పఱుపలేదు. ఆమెయు నా గౌరవమును ఉచితముగ దక్కించుకొనెను.

వివాహానంతరము కొలదిదినములకే బాపినీడుగారు వ్యవసాయశాస్త్రము జదివి దేశసేవ చేయవలెనని అమెరికాకు పాశ్చాత్యులు మనకన్న నెన్నియోవిషయముల నభివృద్ధిలోనున్న మాట వాస్తవము వారికడ మనము నేర్చుకోవలసిన వెన్నియో యున్నవి. ముఖ్యముగ దేశభక్తి, ఐకమత్యము వారి సొమ్ము. అది నేడు మనము మఱచిపోయినాము.

పాశ్చాత్య విద్యానంతరము మనమును పాశ్చాత్యులముగా మారిపోక హిందువులమని జ్ఞాపకముంచుకొనిన ఖండాంతరవిద్య అనుపయోగము కాదు. కాని కొలంబో దాటగనే భారతవర్షమును మరచినచో ఆ విజ్ఞానము నేర్వకుండుటయే ఎంతయో మేలు!

"నన్ను మఱచినను దేశమును మఱవవలదు" అని భర్తగారివద్ద దేవి వరముగైకొని వారిని విదేశయాత్రకు బంపెను. అది వరమేగాదు: హెచ్చరిక! శపథము!! ఆజ్ఞ!!! పిమ్మట నున్నతవిద్యనందుటకై తానును నరుగదలంచి, ౧౨౦౦ వెలగల దుస్తులకొని, ౨౫౦ ఓడటిక్కట్టుకు డిపాజిట్టుచేసి, పాశ్చాత్యదేశసంచారమునకు ముందు నేర్వవలసిన విధులెఱుంగ శ్రీమతి సరోజినిదేవిగారి గృహమున ౩ మాసము లుండెను.

అది హిందూదేశచరిత్రలో నూతనశకారంభము దిగంతములు ప్రతిధ్వనించునట్లు శ్రీ గాంధీ

మహాత్ముడు అసహాయ దుందుభి నొక్కమారుగ మ్రోగించెను. స్వరాజ్యతృష్ణ, స్వాతంత్ర్యేచ్ఛ గలవారెల్ల రండని ఎలుగెత్తిచాటెను. దేవికిది ప్రత్యేకాహ్వాన మయ్యెను. చదువా? దేశస్వాతంత్ర్యమా? ఏదిముందు? స్వేచ్ఛాభిక్షు ధానల దందహ్యమానయగు నామెకీ ప్రశ్న ప్రత్యుత్తరమునకు కూడ వ్యవధికోరలేదు. అధీరసాధ్వి తత్క్షణమే శ్రీ గాంధీమహాత్మ నాయకత్వమున స్వరాజ్యసైన్యములో చేరెను.

ఇంతనుండి ఆమె జీవితమున సేవాత్యాగ ప్రదర్శనమే. తేజోదరిద్రాణ మయియున్న భారతభూమి కా దేవి చేసిన సేవ నిరుపమానము. ఆ కుసుమకోమలి ఖద్దరుమూటల భుజములదాల్చి, ఇల్లిల్లు ఊరూరు, వీథివీథి కాలినడకను దిరిగి విక్రయించుచు మహాత్మునిసందేశము ప్రబోధించెను. పల్లెత్తి మాటాడనేరని ముగ్ధ కేసరివలె విజృంభించి సభాపీఠములనుండి గర్జించెను. దానమిచ్చుటకే కాని చేయిచాచని యా మంజులకరములు చాచి "భవతి భిక్షాం దేహి" యని స్వరాజ్య భిక్ష నర్థించెను.

౧౯౨౧ లో అసహాయోగము చాటుచు మహాత్మాజీ కావించిన ఆంధ్రదేశ పర్యటనము మఱవజాలము.

ఆ సంవత్సరము ఖైదులు పెండ్లిండ్లవలె నుండెడివి. ఒకరు శిక్షపడిన నావెనుక నలుగురు, ఆవెనుక పదిమంది, ఆవెనుక నిరువదిమంది, ఇట్లు మహోత్సాహముతో సన్నద్ధులగుచుండిరి. పాటలు పద్యాలు, భజనలు, జయధ్వనులు, ఊరేగింపులు, ఖైదుకేగినవారి సన్మానాలు, కీర్తి గానములు-

మహాత్ముని ఆగమనమున బెజవాడలో గొప్ప సభలు జరిగినవి. మహిళాసభను ఖద్దరు దీక్షతో శాంతముగ సమర్థించు అన్నపూర్ణాదేవి మహాత్ము నాకర్షించెను. ఆయన స్వరాజ్యనిధికి స్త్రీలను ధనముకోరినపుడు ఆమె ఆ పవిత్రమూర్తి దివ్యపాదపద్మముల పరమభక్తితో తననగల నర్పించెను. "నీ తలిదండ్రుల నడిగితివా" యని యాయన ప్రశ్నింప, "నా తలిదండ్రులు నన్నడ్డుపెట్టరు. నాయిష్టానుసారమే గావింతురు" అని ప్రత్యుత్తర మిచ్చెను. నాటినుండి మహాత్ముని కామె ప్రియపుత్రియైనది. మహాత్మునాజ్ఞ తన చీని చీనాంబరములను, ఐదేసివందలు వెలగల పెండ్లిచీరలను, విదేశయాత్ర దుస్తులను నిప్పుముట్టించెను. ౨౦౦౦ వెలగల చీరలు ఆర్మీనియా స్త్రీలకు బంపెను.

ఆమెకు విశ్వాసము ఆచరణ ఒకటే. ఆత్మవిశ్వాసమును క్రియారూపమొనర్ప ఏలూరు, భీమవరం, హైద్రాబాదు మున్నగుచోట్ల 3000 రూపాయలు వసూలుచేసి ఏలూరులో "శ్రీ మోహనదాసు ఖద్దరు పరిశ్రమాలయము" స్థాపించెను. ఆమె స్వాతంత్ర్యపాటవమునకు కార్యనిర్వహణశక్తికి అది తార్కాణమై యలరారుచున్నది. బ్రహ్మాండముగ నిట్లొకవంక దేశసేవ చేయుచు, నొకవంక భర్తృక్షేమమునకు సదా ఆత్మజపము, ఈశ్వరధ్యానము నాచరించెడిది. ఆమె గృహనిర్వాహకమునం దెంతయు నప్రమత్త. రాజకీయ వ్యవహారములయం దతిచతుర. ఆమె మహోత్సాహముతో నహమ్మదాబాదు కాంగ్రెసునకు వెడలెను.

"మనుజుని జీవితపు పరిమాణము నేడుల చేత గాక చేసిన ఘనకార్య సంచయముచేత గణింపగ జెల్లునెప్పుడున్." ఈ సుభాషితమును తమ దివ్యజీవితముచే సార్థకపఱచి ధన్యులయినవారితో నన్నపూర్ణాదేవియు గౌరవస్థానము నలంకరించుచున్నది. ఎక్కడనో శాఖాంతరముల నదృశ్యయై, వసంతవాయువులు వీచినంతనే యవ్యక్త కలస్వనము నెత్తి కీర్తించి దేవమానవుల దిగ్భ్రమనొందించి, కాలపరివర్తనమున ఱెక్కలు విచ్చి ఎగసి మాయమైపోయిన కోకిల అన్నపూర్ణాసతి జీవితము

స్ఫురణకు తెచ్చుచున్నది. ఇరువదేండ్లయిన నిండకమున్నె స్వాతంత్ర్యసంపాదనమునకు సమరోత్సాహమున నడుముబిగించి సత్యాదేవివలె రణరంగమున వీరప్రతాపము గుప్పించిన యన్నపూర్ణాదేవి అసామాన్యమానవతి, మహాయోధయనుట నిస్సంశయము. ఈవీరనారియు జాతీయమహాసమరమున నసహాయశస్త్రధారిణియై, పోరుసల్పి ప్రజాసేవకు ప్రాణములనర్పింప మహాత్యాగినియై, తుదకాపోరాటమున తిన్న గాయములనుండి మఱికోలుకోలేకపోయెను.

అన్నపూర్ణ కేవల వీరాంగనయేకాదు. సర్వవిధముల నేర్చుకోఁదగిన జీవితాదర్శములుగల సద్గుణములప్రోవు. హాస్యమునకైన ననృతమాడని సత్యవ్రత; దీనులకొరకు కటకటంబడు దయాకారుణ్యములు, గురుజనభక్తి, వినయవివేకములు, సర్వసమత్వముగల ఉత్తమభక్తిపరురాలు; స్వధర్మనిరత; సాధుచరిత; పతివ్రత; అత్యంతసహనశీల: ఇత్యాది సుగుణము లామెకు పెట్టనిసొమ్ములు. ఇన్నింటికి మించిన నిరాడంబరత్వము. ఎంతభోగినియో అంత త్యాగినియైనది. కనుకనే మహాత్ముఁడు "భారత పురంధ్రులలో నాకుఁగల పుత్రికారత్నములలో నత్యుత్తమురా"లని పొగడినాఁడు. సదా స్మరింపదగిన యోగ్యతాపత్రముగదా యది?

౧౯౨౩ లో శ్రీబాపినీడుగారు చదువుముగించి స్వదేశమునకువచ్చిరి. అప్పుడామె ఓడవఱకు స్వదేశదుస్తులఁగొంపోయి అటనే పతికి ఖద్దరుదీక్షనిచ్చి విదేశసూట్లు, బూట్లు, హ్యాట్లు, అన్నియు సాగరమునఁ గలిపించెను. భర్తలకు త్యాగదీక్షనిచ్చు భారతసాధ్వులవలన ధన్యమైనది మాతృభూమి!

భార్యాభర్తలు చిరవియోగసమావేశసౌఖ్యము కొంతయైన ననుభవింపకమున్నె ఆమెకు మరల జబ్బుచేసెను. అప్పుడా దంపతులు కలకత్తా వెళ్లిరి. ౧౯౨౪ లో ఆమెకు కుమారుఁడు కలిగెను. పుత్రోత్సవ మతివైభవముగఁ జేసిరి. అందఱు "ఛోటా గాంధీ" యనిరి. మహాత్ముడుకూడ స్వయముగ వడికి ఖద్దరు కానుకపంపి దీవించెను. కాని దేవుడు తన భక్తురాలి ధైర్యస్థైర్యములఁబరీక్షింప గాబోలు ౨౩-వ రోజుననే తానిచ్చినబిడ్డను తానే గ్రహించెను. పుత్రశోకము గలంచుచున్నను ఆమె కర్తవ్యము నేమఱలేదు. కాని మరల జబ్బుచేసెను. ౧౯౨౩ లో వారు ఆరోగ్యార్థము పశ్చిమోత్తరాదియాత్రలకు వెళ్ళిరి.

అచట నామె "శ్రీరామకృష్ణపరమహంసలీలామృతము" ౩-వ భాగములు వంగభాషనుండి అనువదించెను. "నారి" యను స్వతంత్ర గ్రంథరచనకుఁబూని, భారతవర్షమున "స్త్రీస్థానము, స్త్రీల విలువ" నత్యుత్కృష్టముగ నిరూపించుచుఁ గొంత వ్రాసెను. "హృదయోచ్ఛ్వాస" మను గ్రంథమనువదించెను. ఆరోగ్యము కొంచెము బాగుపడినది.

౧౯౨౮ సం॥ మార్చి ౧ తేది దేవీనీడుల చిరతపఃఫలమగు "ఝాన్సీ లక్ష్మీబాయి" యుదయించినది మాతృసౌఖ్యము మనసార నొందకమున్నె పాండురోగము మరల విజృంభించె. ఎందఱో వైద్యులు! ఎన్నియో దివ్యచికిత్సలు! తలిదండ్రులు, భర్తగారు ఆమె కిచ్చిన స్వేచ్ఛచేసిన సేవయు నిరుపమానము! కాని తుదకు మృత్యువే గెలిచినది. ౯-౧౦-౨౮ తేది ఉదయము ౬ గంటలకు (ప్రభవ సంవత్సరము ఆశ్వయుజ శుద్ధచతుర్దశి) అవినాశమగు ఆ దేవి పవిత్రాత్మ నశ్వరలోకమువీడి పరమప్రియుఁడగు పరమేశ్వరునిఁజేరెను.

ఆ బాల్య వీరనారీమణి, ఆ దీనబాంధవి ఆత్మదేశముకొరకు ఆత్మత్యాగ మొనర్చినది. అది నిజముగా పర్వదినము. ఆదేవి అభీష్టము లతిలోకసాధారణములు. ఆధీరసాధ్వి ఉత్తమాశయములు మహోన్నతమైనవి.

ఉన్నత స్త్రీవిద్యాలయ నిర్మాణము, శిశుపా

శాల, అనాథశరణాలయస్థాపనము, బీదల పెన్నిధి యగు ఖాదీప్రతిష్ఠ, నిమ్నజాత్యుద్ధరణము, వివాహ సంస్కారము, స్వరాజ్యసంపాదన—వ్రాయుటకు చిన్నసమాసములే కాని నిర్వహణమున కెందఱి స్వార్థత్యాగుల నిర్మలజీవితములు బలిదానము కావలయునో!

ధీరసాధ్వీమణులయం దగ్రేసరయై, బాలికలకు బాలత్వము సతులకు సాధ్వీత్వము, వీరులకు శౌర్యతత్వము, కార్యశూరులకు క్రియాశీలత్వము, కీర్తికాములకు నిష్కామత్వము నధికముగ ప్రదర్శించి, ఆదర్శరూపిణియై, తన యమూనజీవిత కుసుమమును మాతృపాదారవిందముల సమర్పణముఁజేసి, స్వారాజ్యతంత్ర సౌధమునకు పునాదివైచిన అన్నపూర్ణాదేవి ధన్యురాలు.

పరమభక్తవతంసుఁడగు ప్రహ్లాదుఁడు సర్వము హరిమయముగ నెఱిఁగెను. అఖిలదేశారాధకచూడామణి యగు అన్నపూర్ణాదేవి హరియే మహాత్ముఁడనియు, మహాత్ముఁడే దేశమనియు, దేశసేవయే విష్ణుసేవయనియు నాచరించి, "మహాత్మగాంధీ" తారకపఠనమున ముక్తినందినది.

మహాత్ముని నిర్మాణకార్యక్రమమున ప్రధానమగు ఖద్దరుసేవకే ఆయుదారశీల పవిత్రజీవయాత్ర పరిసమాప్తి నొందినది. ఆమె రెండవకోర్కె "ఉన్నత స్త్రీవిద్యాలయము." అందుల కాయమ సంస్థాపకురాలై నిర్వహించు మహాభాగ్య మూదార్యాంధ్రదేశమున కభోగ్యమైనది. ఆ భారమిప్పుడెవ్వరిది? కర్తవ్యపరాయణులగు నాంధ్రులందఱిది కాదా?

దేవిస్మారకచిహ్నముగా గృహవిద్య, పరిశ్రమలు, జాతీయపాఠ్యాంశములు నేర్పుటకు నెలకొల్పఁబడిన స్మారకసంఘమువారు ఏలూరున అన్నపూర్ణాదేవి జాతీయ బాలికాపాఠశాలను స్థాపించినారు. అది ఈశ్వరాశీర్వాదమున, నిర్వాహకుల కార్యదీక్షయు, అభిమానుల సహాయబలమును తోడయి, వర్ధిల్లి చిరస్థాయిని యగుఁగాక!

మహాత్ముని ప్రశంసావాక్యములు.

౧౯౨౧-వ సంవత్సరమున బెజవాడలో జరిగిన మహాసభాసమావేశమున ఖద్దరువస్త్రధారిణియై సభావ్యవహారము నుత్సాహముతోడను, శాంతముగ నడపుటకు తోడ్పడుచున్న సమయమున అన్నపూర్ణను ప్రథమమున సందర్శించితిని. ఆ నాటి సమావేశమున ఖద్దరుధరించిన దాపె యొక్కతెయే. నాకు జ్ఞాపకమున్నంతవరకు తన యాభరణములను, చేతి గాజులను, హారములను మొట్టమొదట నర్పించిన దామెయే. "మీ తలిదండ్రుల యనుమతి నొందితివా" యని యాభరణములను దీసియిచ్చు సమయమున నామె నడిగితిని. "నా తలిదండ్రులు నన్నెప్పుడు నడ్డుపెట్టరు. నా యిచ్చవచ్చినట్లు చేయనిత్తురు." అని యామె బదులు చెప్పెను. అన్నపూర్ణాదేవి ఆంగ్లమున ధారాళముగ ప్రసంగించెను. ఆమె కలకత్తా బ్రహ్మబాలికా శిక్షాలయమున విద్యాభ్యాసము గావించెను. ఆమహాసమావేశమున నామె నాల్గుమూలలకేగి, ఆభరణములను, కానుకలను ప్రోగుచేసుకొని తెచ్చెను. నాటనుండి ఆసహాయోద్యమమున పాల్గొనుచు, తుట్టతుదకు తదర్థమై ఆత్మసమర్పణము గావించెను.

'ఆమె మరణమువలన భక్తురాలినేగాదు, కేవలము పుత్రికను గోల్పోయినట్లు భావించుచున్నాను. భారతపురంధ్రులలో ననేకులను నా పుత్రికలనుగా భావించుకొనగలభాగ్యము నాకుకలదు. వారందఱిలో నీమెయే యత్యుత్తమురాలు. ఆమె నిశ్చలభక్తితో ఫలాపేక్ష వదలి, దేశసేవ గావించెను. ఆమెను బోలి భారతనారీమణు లెల్లరును పవిత్రహృదయులై, పతివ్రతలై అనురాగబలమునచే తమభర్తల ననుకూలురుగను, సన్మార్గవర్తులుగను గావింపవలయునని నాయభిమతము. నాయాదేశము ననుసరించి దేశసేవాకారణముననే యామె తన శరీరము శుష్కింపచేసికొనెనని బాపినీడుగారు

నాపై మోపిననింద సమంజసముగనే యున్నది. ఆపెవలె యువతీయువకులనేకులు దేశారాధనమునందు ప్రాణసమర్పణము కావించినగాని భారతదేశము మరల పూర్వమువలె పవిత్రమై, స్వతంత్రము కానేరదనుట నిస్సంశయము. అంత ధైర్యము, అంత చిత్తశుద్ధి, అంత దేశభక్తి కనబరచిన అన్నపూర్ణాదేవికి స్థానికముగ స్మరణచిహ్నము నేర్పరుచుట విధాయకమనుట నిర్వివాదము.'

## భర్తకు వ్రాసిన లేఖలు.

(భర్త అమెరికాలో నుండగా దేవి అక్కడకు వ్రాసిన కొన్ని లేఖలలోని భాగములు.)

చాటపర్రు, 14-8-1920.

ప్రియమైన నీదూ! మిమ్ముల విడనాడుట నాకంత విచారము లేదు. మీరే హేతువున భారతజనని నెడబాసి మహాసముద్రముల దాటి నవీనప్రపంచమున కేగితిరో యాకారణమును సర్వదా మనమునందుంచుకొని విజయులై వచ్చి యాహ్వానింపబడెదరో లేదో యను సంశయమున నాహృదయము దుఃఖపూరితమగుచున్నది.

సంఘమునకు, దేశమునకు మీ ప్రాణ మీయగలరేమో యను తలంపున మీ సహోదరు లెంత గౌరవమున సన్మానించిరో యది సతతము మదినుంచుడు. పుష్పహారముల వేసుకొని పరదేశమున కేగినంతమాత్రమున గౌరవనీయులు కారు. దరిద్రుడైనను పరదేశసంచారి కాకపోయెనను మాతృభూమికొరకై ప్రాణము సమర్పించువాడె ధన్యుడు.

1—9—20

మీ జాబులు వచ్చుటకు చాలకాలము వేచియుండవలసి వచ్చుచున్నది. నే నిందులకై యెంతమాత్రము విచారింపగూడదు. స్వదేశము నిమిత్తమై మీ రంతదూరమున కేగిరి. పాశ్చాత్యులు యెంతమంది వారి బంధుజనులను విడిచియుండుట లేదు. నేనందులకు సహింపజాలను? కలను. ముమ్మాటికి సహింపగలను.

నా ప్రాణము దేశమున కీయగలనా లేనా యని సంశయము బాధించు నా వాంఛ నా యుద్దేశము కొనసాగించుటకు నా దేహమునైనను సమర్పించగలను గాని విడువను.

9—11—20

భారతవర్షము యేమైన జ్ఞాపకమున్నదా లేదా. కాలంబులో నే మరచితిరా?

సాధ్యమైనంత త్వరలో మన మాతృదేశమునకే తెంచి దేశోపకారము జేయగలరని నా నమ్మకము. మీ రెందుల కచ్చటికేగితిరి. నేను మిమ్ముల నానందముతో సెంగులకు బోనిచ్చితినో సర్వదా మనమునందుంచుకొని పాటుపడుడు. నన్ను మరచినను దేశమును మరువవలదు. నేను స్థిరము గాదు. మృత్యువు నన్నెప్పుడు పిలిచిన నపుడు బోవలసినదాననే. దేశమునకు మీ జీవిత మర్పించిన నయ్యది స్థిరముగ నుండును.

16—11—21

నా వస్త్రములన్నియు కాల్చితిని. అమెరికాకు రావలెనని 1200 రూపాయల పట్టువస్త్రముల కొనియుంటిని. నే నొకసారియైన కొన్ని చీరెలు కట్టియుండలేదు. అమెరికాలో Dinner మొదలగువానికి విలువగలవి కావలెననియు నేను కొనియుంటిని. ఇదివరకున్న పట్టుబట్టలు గాంధిమహాత్మునికడ కంపియుంటిని.

దానిలో స్వదేశివస్త్రములు నాకొఱకుంచమని వ్రాసియుంటిని అవి విదేశవస్త్రములతో గలిసియుంటచేసియు నేనిపుడు కట్టుకొనుట యాయన కిష్టములేక యన్నియు గాల్చుమని యాజ్ఞయొసంగిరి.

మీ రిష్టువాచీ, యుంగరము మిమ్ముల నడుగకుండగ నే స్వరాజ్యనిధి కిచ్చియుంటిని. అందులకు మీ రంగీకరింతురనియే యట్లు చేసియుంటిని.

ప్రాణముల నర్పించుటకు సిద్ధముగ నున్నవారికి యాభరణముల మూల్యమెంత?

12—4—21

గాంధిమహాత్ముడు నీ క్లేశము నిమిత్తమయిన నీవేమి సమర్పించెదవని నన్నడుగ నేను రెండు జతల గాజులను బెజవాడలో నిచ్చియుంటిని ఏలూరువచ్చినప్పుడు నాకడనున్న సొమ్ములన్నియు దేశమున కర్పించితిని. ఇపుడు నాదగ్గర మరేమియు లేవు. కేవల మొక్కొక్క గాజు హస్తములయందును మంగళసూత్ర చిహ్నముగ మీరు కా కంఠంబునంగుంచిన స్వర్ణపతకమామాత్రము గలదు. ఇపుడు నేధరించు వస్త్రములజూచిన మిరాశ్చర్య మగ్నులయ్యెదరు. స్వరాజ్యము వచ్చు పర్యంతము వడుకునూలు బట్టలనె ధరించెద. 10-వ నెంబరు ముతుక బట్టలు నా శరీరము గాపాడుచున్నవి.

# చీనా జపాను యుద్ధము



చీనా జపానుయుద్ధము తీవ్రముగ సాగినప్పుడు జపానువారు చీనా వీరులను బంధించి కాపలాకాయుచున్నారు.

# నమ్మిన నమ్ముడు, లేకున్న లేదు.

దక్షిణాఫ్రికాలో వివాహమాడదలచుకొన్న పురుషులు వధువు తండ్రికి గోవుల నిచ్చికొనవలయును. ఆ దేశమున స్థూల శరీరమే సౌందర్యాదర్శమైయున్న కారణమున కన్య యెంతస్థూలముగనుండిన అన్ని యెక్కువ ఆవులను ఆమెతండ్రికి వరుడొసంగవలయును. పలుచని దేహముగల స్త్రీని వివాహమాడదలచుకొనినచో ఒకటి రెండావులనిచ్చుటతోనే కన్యనుబడయవచ్చును. నేడుప్రపంచము నావరించిన ఆర్థికదుస్థితివలన ఆదేశమునకూడ పరిస్థితులు మారిపోయినవి. అందువలన వివాహములసంఖ్య తగ్గినది. కన్యలుగలవారు దీనిని గమనించి షరతులను నిర్ణయించి మొత్తము గోవుల నొకమారుగా యియ్యలేనివారు మొదట ఒకటి రెండు గోవుల నొసగి క్రమముగ మిగత గోవుల నియ్యవచ్చునని యేర్పాటుచేసియున్నారు. షరతుననుసరించి పూర్తిమొత్తము చెల్లువరకును వధువు తండ్రియాస్తిగనే భావింపబడుచుండును.

* * *

సోడాసీసాలు మందులసీసాలు వగయిరాలను పరిశుభ్రమొనరించుటకు బ్రిటనునందలి పెద్దపెద్ద కర్మాగారములందు ప్రత్యేకయంత్రములున్నవి. ఒక పెద్ద కార్యాలయమందలి యంత్రము గంటకు 40,000 సీసాలను పరిశుభ్రమొనరించుచుండును.

* * *

అమెరికా సినిమాపరిశ్రమకు నిలయమగు హాలీవుడ్‌లో నొక స్త్రీకలదు. విపరీతమగు శబ్దమును 'టాకీ' ఫిలిములందు పొందుపరుపవలసినప్పుడు ఆస్త్రీని ప్రత్యేకముగ పిలిపించెదరు.

* * *

గతవత్సరము ఇంగ్లాండు వేల్సులందలి శిశుజననములు చాల తక్కువగ నున్నవి. జనసంఖ్యలో ప్రతి వెయ్యికి 15.8 జననములు. వెయ్యికి 19.5 వంతున జననములుండినచో జనసంఖ్య హెచ్చకుండను తగ్గకుండను ఉండగలదని తెలియుచున్నది.

* * *

స్త్రీపుతలలు పెదవులకు పట్టించురంగు పెన్సిళ్లు (lip sticks) నేడు పాశ్చాత్యవనితలు విపరీతముగ వాడుచున్నారు. ఆధునిక ప్రపంచమునందు సివి యెక్కువగనుండినను, యిప్పుడు 4000 యేండ్లక్రితమే ఈజిప్టుదేశమునందు వాడుకయందున్నయట్లు

యిటీవల శాస్త్రజ్ఞులు పరిశోధనలవలన తెలిసికొనియున్నారు. ఆ కాలమునసే వెంట్రుకల కత్తిరింపులుకూడ యున్నయటులు నేడుబయటబడిన పురాణశవములు ఋజువుచేయుచున్నవి.

*　　*　　*

1920 మొదలు 1927 లోపున జారీచేయబడిన 500,000,000 వెండినాణెముల లోనను సాధారణమునకన్న యెక్కువగ రాగి కలుపబడియున్న కారణమున అవి యెక్కుడు కగ్గురల కలిగియున్నవి. వాటి నన్నింటిని ప్రభుత్వము సేకరించి కరిగిదలచియున్నది.

*　　*　　*

ఆఫ్రికాయందలి జాంబసీయొక్క అధోభాగమున నేడు నిర్మింపబడుచున్న వంతెన పూర్తియగుచో నిది ప్రపంచమందలి వంతెనలన్నింటిలోనను పెద్దది కాగలదు. నీటిమీాద దీనిపొడవు 11,650 అడుగులుండగలదు. నేడు ప్రపంచమున పెద్ద వంతెనగ పరిగణింపబడుచున్న న్యూయార్కు కడగల (Hell Gate Bridge) అనువంతెన నీటిమీాద 2735 అడుగులేయున్నది. ఈ వంతెనయొక్క నిడువు 13,553 అడుగులు.

*　　*　　*

లండనునగరపు జనసంఖ్య ఇదివరకునకన్న 87,702 తగినను, కుటుంబములసంఖ్య మాత్ర మదివరకునకన్న 61,842 పెరిగియున్నది. దీనినిబట్టి కుటుంబములయొక్క పరిమాణము తక్కుదలబట్టియున్నదని తేలుచున్నది.

*　　*　　*

అమెరికాసంయుక్త ప్రభుత్వము ప్రభుత్వప్రచురణములక్రింద ప్రతివత్సరమును 4,000,000 పౌనులు వెచ్చించుచున్నది.

*　　*　　*

నాలుకల పరిమాణాకృతులను గమనించి మానవుల యొక్క స్వభావములను చెప్పవచ్చుననుచున్నాడొక ఫ్రెంచిశాస్త్రకారుడు.

పొడుగాటి నాలుకయుండిన నిర్భయముగ నిజమునుబలుకు అలవాటుండును. వెడల్పాటి నాలుకయుండిన ఖర్చుదారియగును. నాలుకసన్నముగనున్నవాడు ఏవిషయమందేనియు బుద్ధిశక్తిని కేంద్రీకరించి పట్టుదలతో పనిచేయగలడు. నాలుకపొడవుగను, వెడల్పుగను ఉన్నచో అతడు వ్యర్థప్రసంగమందు కాలము వెళ్ళబుచ్చువాడగును.

*　　*　　*

బెర్లిన్ నగరములో 9000 వీధులున్నవి. వీటిలో స్వల్పమార్పుతో ఒకేపేరుగల వీధులు 2,700 కలవు.

*　　*　　*

నేడు లైసెన్సులసంఖ్య యెక్కువ అగుచున్నవి. ఒకడు వేటతుపాకికి లైసెన్సు, కుక్కకులైసెన్సు, వైర్లెస్ లైసెన్సు, మోటా

ర్లైసెన్సు, యీ విధముగ 12 రకముల లైసెన్సులు పొందవలసివచ్చునది.

* * *

ప్రపంచములోని పరిశ్రమలలో నూటికి 65 వంతున విద్యుచ్ఛక్తి సహాయమున గావింపబడుచున్నవి.

* * *

ఆస్ట్రేలియా దేశములో 100,000,000 గొఱ్ఱెలున్నవి. వీటివలన 2,000,000 బేళ్ల ఉన్ని వచ్చుచున్నది.

* * *

ఆస్ట్రేలియాలోని కర్మాగారములసంఖ్య పెరిగిపోవుచున్నది. ప్రస్తుతమా దేశములో 23,000 కర్మాగారములున్నవి. వీటియందు 5000,000 మంది కార్మికులు పనిచేయుచున్నారు.

* * *

క్రీస్తువెనుక 79-వ వత్సరములో ఒకే ప్రక్క నడువవలసినవీధి ఇటలీ దేశమందలి పాంపీనగరమునందుండెడిది. ఈ వీధి విసూ్వియస్ అగ్నిపర్వతమువలన ధ్వంసమొనరింపబడినది.

* * *

10 మొదలు 18 యేండ్లలో జరిగెడి విషయములు, నేర్చుకొను అంశములు యెక్కువకాలము జ్ఞప్తియందుండునని ఈటన్ నగర గురుకుల ప్రధానాచార్యుడు తెలిపియున్నారు.

* * *

విజ్ఞానులుగావించిన పరిశోధనా ఫలితముగ అటనట బయలుబడిన నగరశిథిలముల నాధారముగాగొని ఆఫ్రికాయందలి సహారా యెడారి వొకానొక సమయము జనావాసమగు మహానగరములతో నిండియుండెడిదని తెలుపబడుచున్నది.

* * *

తూర్పు ఆఫ్రికాయందు విపరీతమగు పొడవుమెడలుగల గిరాఫీలను జంతువులు యెక్కువగా కలవు. వాటివలన తంతిమార్గముల కంతరాయము లేర్పడునుగాన ఆ ప్రాంతములందలి టెలిగ్రాపుతీగలు చాల యెత్తుగ వేయబడును.

* * *

గడ్డిని కృత్రిమసాధనముల ననుసరించి యెండించుమార్గములు పాశ్చాత్య దేశములం దటనట వాడుకలోనుంచబడియున్నవి.

* * *

గండుమీనుచేపలోతు నీటిలో యెక్కువగ పెరుగుచుండును. లోతు ప్రదేశములందు పెరిగెడి గండుమీనుకడ యెక్కువ గుణముకలదని వైద్యులు ప్రకటించియున్నారు.

| టెలిగ్రాఫ్ అడ్రస్. | టెలిఫోను నెంబరు. | పోస్టుబాక్సు నెంబరు. |
|---|---|---|
| "ఆనందబోధిని" మదరాసు. | 3005 | 167 |

కార్యాలయము :—లాయర్ చిన్నతంబి మొదలివీధి, సౌకార్పేట్, మదరాసు.


# ఆనందబోధిని.

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక.

సంవత్సర చందా 1-రూపాయ మాత్రమే.

ఈ పెద్ద పత్రిక సంవత్సర చందా 1 రూపాయి. సింగపూర్ పెనాంగ్, మలేయా ప్రాంతములందుండు వారు సం॥ చందా రు 1-4-0 చెల్లించ వలయును.

ఏడాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటి సంచికలన్నియుకూడ పంపబడును. అట్లు సంవత్సరము మొదటినుండి పన్నెండు సంచికలు అందజేయబడును.

పత్రిక చందాధనము బహు స్వల్పమగుటచేత చందా ధనమును చందా దారులు మనియార్డరు మూలమున పంపునెడల అనవసరనష్టము కాకుండును. వీ. పీ. మూలమున పత్రిక పంపుమను నెడల నాలుగు అణాలు అదనపు నష్టము కలుగును. కనుక చందాదారులు చందాను మనియార్డరు ద్వారానే పంపుట ఉత్తమము. విలాసము మార్చు చందాదారులు ముందునెల 25 వ తేదీలోపుగ మాకార్యాలయమునకు తెలియజేయవలయును. పత్రికలు అందనిచో మొదటి తేదీ మొదలు పదవ తేదీ లోపుగ కార్యాలయమునకు వ్రాయవలెను. అట్లు నియమిత కాలమునకు వ్రాయనివారు సంచికకు 2 అణాలు పంపిననే గాని విడిసంచికలు బడయలేరు.

### వ్యాసకర్తలు

వ్యాసములను పంపువారు పేజీకి ఒక ప్రక్కనే విడి యక్షరముల వ్రాయవలయును. వ్యాసములు క్లుప్తముగ నుండి పది పావుటావులకు మంచకూడదు. దూషణ, నిందాపూర్వకమగు వ్యాసములు ప్రకటింపబడవు. కార్యాలయమునకు పంపబడిన వ్యాసములు తిరిగి పంపబడవుగాన వ్యాసకర్తలు వ్యాసముల నంపుముందు నకళ్లనుంచుకొనవలెను. ఇందువచ్చు కథలు వ్యాసములు మున్నగువాటిలోన వచ్చు నామములు అంశములు కేవలము కల్పితమైయుండి యెవ్వరినిగాని యుద్దేశించివ్రాయబడి యుండవు.

### ప్రకటన చార్జీలు

మా కార్యాలయమునుండి వెలువడుచున్న ఆనందబోధిని తమిళ మాస, వార పత్రికలు పదునైదు వత్సరములనుండిసకాలమున వెలువడుచు ప్రజాదరణమునకు పాత్రమై వేలకొలది చందాదారులను గలిగియున్నవి. అట్లులే ప్రతి ఆంధ్రగృహము నలంకరింప జేయవలయునను తలంపుతో యీ పత్రిక చందా బహుస్వల్పముగ నిర్ణయించితిమి. తక్కువచందాగల యీపత్రిక యెట్లు ప్రజాదరణను బడయుచున్నదో ఆంధ్ర మహాజనులూహింపగలరు. ఈపత్రికయందు ప్రకటనలు గావించు వర్తకులు చాల లాభమునందగలరు. ఒక నెలకు ప్రకటనలకు యీ దిగువ రీతి చార్జి చేయబడును.

1 పేజీకి—రు. 20-0-0 $\frac{1}{2}$ పేజీకి—రు. 12-0-0 $\frac{1}{4}$ పేజీకి—రు. 6-8-0

ఇంకను వివరములను కోరువారు కార్యాలయమునకు వ్రాయవలయును.

"ఆనందబోధిని" కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 167, మద్రాసు.

# నారాయణ సంజీవి

## తైలము



ఈఅపూర్వమైన తైలముయొక్క ప్రభావమును విశేషించి వ్రాయనలవిగాదు. వేయేల! యీ తైలమును వారమునకు రెండు స్నానములువంతున 10 స్నానములుచేయువారికి తీరని పైత్యము, పాండు దినములు జెందిన వాతజ్వరములు, 13 విధములజన్ని, గొంతువరములలో గలుగు వ్యాధులను అస్థివెట్ట, అస్థిజ్వరం, కపాళసూళి, కండ్లమంట, తీట, గజ్జి, నవ్వ, పీనసం, ఒంటితలనొప్పి మొదలగు అనేక వ్యాధులను స్వస్థపఱచిదేహమునకు కాంతియున్ను సౌఖ్యమున్ను జ్ఞాపకశక్తియున్ను యిచ్చి కండ్లకు మంచిప్రకాశము కలుగజేయును.

ఎల్లప్పుడు చదువుటయందే మనసుయుంచు ప్లీడర్లు, చదువరులు, విద్యార్థులు విశేషీమునషీపులు, కరణములు, జడ్జీలు వుపాధ్యాయులు మొదలగు యావన్మందిన్ని ఈతైలమును రాచుకొని స్నానముచేసినయెడల వాండ్లకు గలుగు పుష్టముమైకము, తలచుట్టుట, సోమరితనము, కండ్లమంట ఈ వ్యాధులన్నిటిని ఖడించును.

దీనిధర 15 తులములుగల డబ్బి 1-కి 1-0-0.

# వెంట్రుక లూడచేయు

## చూర్ణము

ఉచూర్ణము కొంచెంతీసి నీటిలోకలిపి రంగించి రోమములుండుచోటికి పట్టించి 5 నిమిషములుంచి దళసరి కాగితముక్కతోగాని, తాటియాకుతోగాని ఊడ్చితీసినచో మందు పట్టించిన స్థలమున రోమం సులభముగా నూడిపోవును. మంటలు, మాడిపోవుట మున్నగునవి యుండవు. బుడ్డి 1-కి 0-8-0.

నరసినవెంట్రుకలను

# నలుపుజేయుతైలము




దీనికంటె యెక్కున యగు తైలము యీ భూమండలమున లేదు. ప్రస్తుతము అనేకవిధములుగ తయారు చేయబడి విక్రయించుచున్న కప్పుతైలములు వెంట్రుకలను నలుపుజేయక బెస్తవెంట్రుకలవలె యెరుపుగాను, నలుపుగాను, బూడిదరంగుగాను చేసి వికారము కలిగించుచున్నది. మాయొక్క తైలము నరసినవెంట్రుకలకు పూసిన 5-నిమిషములలోగా నల్లనివెంట్రుకలవలెజేయును మిగుల కాంతియునిచ్చును. పైజెప్పిన వికారస్వరూపములు వీటియందుండవు. దీని చరిమినతర్వాత ముఖలక్షణమున్ను కలుగుటవలన వయోధిక్యముగల వారున్ను బాలురవలె కనబడుదురు. ఇదినిజము.

సీసా 1-కి ధర 1-0-0

ఫ్రెంచిదేశపు అందమైన శయ్యాగృహ పటములుగల

# ఫోటో ఆల్బము

స్పెషలుగా ఫ్రాన్సుదేశమందలి చక్కని సుందరీ మణులయొక్క ఫోటోలనుండి తయారు చేయబడినది. పడకటింట్లలోను, బంగళాలలోను, అలంకారముగా నుంచుకోతగిన పటములివియే. తలపు పుట్టించునట్టి నానావిధములగు పటము లిందులో నున్నవి గనుక శృంగారచేష్టల తెగగుల నిపటముల మూలముగా జూచి యానందించవచ్చును. 12 పటములుగల ఒక ఆల్బం వెల 1-12-0.



# అయఃతంగ ద్రావకము

భుజ అయః కాంతసంజీవి-యగు ద్రావకంబుఁగ
భయంబెంతయుఁ లేక-పానంబు సేయగు
వయోవంతుఁడై కామ- వాంఛాప్రసక్తిఁ
జయంబొందు. చిక్కంబు సందేహమేలా

ధాతువృద్ధికి సేవింప దగిన **లోహము** ఇనుము. ఇనుముతిన్నవారికి నలుపు, ముదుసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. దీనిని సేవించుటచే మునుపుండిన బలముకన్న విశేష బలము నిచ్చును. ఈ ద్రావకమును కొని సేవించి గుణములను గ్రహింపుడు.

## ద్రావక సేవనముచే గలుగు గుణములు

1. ఉష్ణముచే రాలెడు వెంట్రుకలు పెరుగును, 2. కాలుచేతులు, కండ్లమంటలు పోవును, 3. ముఖమునకు తేజస్సు నిచ్చును, 4. వాతమును ఉష్ణమును పోగొట్టును, 5. కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పులను పోగొట్టును, 6. ఆకలిని జీర్ణశక్తిని కలిగించును, 7. సడలిన నరములు బలిష్ఠముగ జేయును, 8. పచ్చ కామిలా, పాండువు, గుల్మము, కాళ్ళుచేతులువాపు, గుండెనొప్పి కలవారు 8-రోజులు సేవించిన జాలును. నెత్తురుపుష్టిలేనివారు 40 రోజులు దీని కొని సేవించిన జాలును. రోగములు పోయి సుఖమును పొందుదురు.

(అర్ధమండలం) 20 రోజులకువచ్చు మందు 1-0-0 (ఒకబడలం) 40 రోజులకువచ్చు మందు 1-12-0

# కృష్ణసంజీవి




ఈ ఔషధము వల్ల కుదురునట్టి వ్యాధులు. తలనొప్పులు, పార్శ్వనొప్పులు, బెణుకు, చిడుములు, గాయములు, వాపులు, దగ్గు, తేలుకాటు వీటి నన్నిటిని కుదుర్చుటకు ఇది దివ్యౌషధము. ఈ మందును నొప్పికలిగియుండుచోట 2 లేక 3 నిముషములు బాగా మర్దనా చేసిన నొప్పులన్నియు మాయమగును. పసి పిల్లలకు కలుగు శైత్య నొప్పులకు సహా దీని వాడవచ్చును. ఇది ఒక్కొక్క కుటుంబములోను, ప్రతి ప్రయాణస్థులచేతిలోను యుండితీర వలయును.

దీని ధర బుడ్డి 1-కి 0-8-0, 12 బుడ్లు 5-0-0.

# "జి క్యూర్" అను మేహ తెలుపును

## మూడు దినములలో నయముచేయును.

వేశ్యలతోడను, రోగులతోడను, అనేకస్త్రీలతోడను, సంసర్గము చేయుటవల్లను, యెల్లప్పుడును కామోపభోగమునందే యిచ్ఛగల వారగుట చేతను, అట్టివారికి అత్యుష్ణముచేత మేహరోగము, సవాయిపుండ్లు, ఒరిసె గడ్డలు, తెలుపు, పసుపు, పచ్చ మున్నగు నానా విధ రోగములు గల్గుచున్నవి. వాటిలో ముఖ్యముగా ప్రమేహము మూత్రకృచ్ఛ్రము, మూత్రనాళమందు మంటలు, తెలుపు వ్యాధి, బట్టంటు మున్నగు క్రూరమగు వ్యాధులకు యిది మిక్కిలి అనుకూలమైన మందనుట నిశ్చయము. ఇందు విరేచనము కలుగజేయునట్టి గుణములేదు. పథ్యములేదు. దీనిని ఉపయోగించు పద్ధతి మందుతోటి నంపబడును. బుడ్డి 1-కి 1-0-0

## ధనలక్ష్మి కంపెని, సౌకార్‌పేట, మదరాసు.

అనేకులచేత యోగ్యతాపత్రములు పొందిన రిజిష్టర్డు ట్రేడుమార్కుగల

వెంట్రుకలు పెరుగు

# శకుంతలా పరిమళ తైలము



ఈ తైలములోగల రమణీయమగు వాసన చెప్ప నలవిగాదు. తలకు చరిమిసు వ్యక్తికొనిన ఇరుగు పొరుగు ఇండ్లకుకూడా వాసన ఘుమాయించును. వెంట్రుకలనుచక్కగ పెరుగనిచ్చును మెదడునకు చలవకలుగనిచ్చును. కండ్లకు చల్లదనమునిచ్చును, మెదడు యందుండు రోగములను శుభ్రముగా నివారించి కంటి యందు నీరుకారడం, తలలోనుండు కురుపులు, వెంట్రుకలు పగులుట, మయకం, తలత్రిప్పుట, దేహమునందు తీట, గజ్జి, నవ్వ, చమటగబ్బు, కలబందకంపు, మనోవ్యాకూలం, జ్ఞాపకమరుపు మొదలగునవి పోగొట్టి జ్ఞాపకశక్తి కలుగఁజేయును. ముఖమునకు తేజస్సునిచ్చును. ప్రస్తుతము కొందరు వుపయోగములేని చమురును, లేనిపోని వర్ణనల వర్ణించి పెట్టలేని పేరుబెట్టి అనేక విధములుగా పత్రికలు ముద్రించి ప్రచురించుచున్నారు, అటువంటి డాంభీకపుమాటలనునమ్మి మోసపోవలదు. కొందరు మమ్ముల ప్రోత్సాహపరచినందున ఈ చమురు అనేకవనమూలికల రసములతోను మనోహరమగు వాసనద్రవ్యములును చేర్చితయారు చేయించి వేలకొలది సీసాలు విక్రయించి అనేక యోగ్యతాపత్రములను పొందియున్నాము. ఒకసీసాకొని పరీక్షించిచూచిన నిజము తెలియును. 5 తులములు సీసా 1-కి 0-12-0.

## ఉదరక్రిమి సంహారబిళ్ళలు



ఈ బిళ్ళలో ఒక సంవత్సరపు శిశువులకు అర్ధబిళ్ళయును, ఇతరులకు ఒకటి లేక రెండుబిళ్ళలు చొప్పునను యిచ్చినయెడల కడుపులోనుండుచిరుపురుగులును ఏలికపాములును సునాయాసముగా బయలుపడును.

8-బిళ్ళలు 0-6-0

## కుండలాది తైలము



చెవిలో చీముకారుట చెవిలోఘోష చెవిపోట్లు పైత్యంయివితీరును డైరక్షన్ నోటీసులో చెప్పినట్లు రెండుపూటలును రెండు మూడుబొట్లు వంతున చెవిలోవిడిచి 2 నిమిషముల పిదప వంచి వేయవలయును.

ఒక ఔన్సు సీసా 1-కి 0-4-0

## నేత్రరోగనివారని తైలము



ఈ తైలము ప్రతిదినము వుదయం కన్నులకు వుపయోగించిన యెడల కన్నునొప్పి, పోట్లు, మూతపడుట, నీరు కమ్ముట, మబ్బుగా నుండుట, కన్నుమంటలు నేత్రవాపులు మొదలయిన వ్యాధులను హరించును. ఈతైలము వుపయోగించుతూ వచ్చినను నేత్రములకు చేడుపు లేక సులోచనము వేయక నే ఉండవచ్చును. డబ్బి 1-కి 0-8-0.




## వెంట్రుకలు పెరుగు

## సువాసన చుక్కలు

ఇవి మంచినూనెయందుగా లేక టెంకాయనూనె యందుగాని కలిపి ప్రతిదినము కురులకు రాసుకువచ్చినను కురులు మర్రి వూడలవలె పెరుగును ఇవి చరుముతూవచ్చిన పేనులు, చుండు ఇవి అన్నియు చేరక కురుపులురాక మెదడునకు బలముకలిగించును.

బుడ్డి 1-కి 12 అణాలు.

## నీలగిరి యూక్లిప్ట్స ఆయిల్





ప్రసిద్ధి కెందిన ఒక అనుభవ వయిద్యునివలన ఈ తైలము కనిపెట్టబడినది. ఇది వాంతిబేది, ప్లేగువ్యాధి, తేలు మొదలైన విషజంతువులకాటు, కత్తి వగైరాలతో నరుకుగాయములు, నరములు, సులుకు, వేడినీళ్లుతగిలి కొదిరిన బొబ్బలు, చితికిన బొబ్బలు, ఇంఫ్లూయంజా, మలేరియా, సకలవిధ జ్వరములు, దగ్గు, కక్కువాయి దగ్గు, వాయువు, పల్లుపోట్లు, పండ్లునొప్పి, తలనొప్పి, ఒంటి తలనొప్పి, కన్ను మంటలు మొదలయిన వ్యాధులను ఖండించ దగిన ఈ దివ్యౌషధమును ఒకరుకొని ఉపయోగించిన మరొకరున్ను మిమ్ముల పలుమారు నడుగుదురు.

ఒకఅవున్సు బుడ్డి 1-కి 0-4-0, డజను 1-కి 2-8-0.

## **130** సామానులు అణగిన పెట్టె

దీని వెల రు. 2-12-0



దీని వెల రు. 2-12-0

సామానుల జాబితా:— 18 క్యారట్సు గోల్డుపాలీగల అందమయిన పాటెన్ పేనా 1, ఇమిటేషన్ రవవుంగరాలు 2, పరటు గుండీలు 12, రవ్వలు పెట్టిన బ్రూచ్ 1, జపాన్ నూతనబొమ్మలు 6, అందమైన ముఖముచూచు అద్దము 1, దంతపు దువ్వెన 1, మడతకత్తి 1, అందమయిన సాదా కత్తి 1, కాంబినేషను నూతన బీగపు వుంగరమున్ను గొలుసున్ను 1, మేలయిన పెన్సిలు 12, పెన్సిలు మూతక్లిపతోటి 1, పెన్ హోల్డరులు 6, మేలయిన నిబ్బులు 12, మనిపర్సు 1, ఇంకిబుడ్డి 1, ఇంకిమాత్రలు 12, సెంటుబుడ్డి 1, ట్రాన్సఫరు పటములు 32, అందమయినసేఫ్టి పిన్నులు 25,

మొత్తం 130 సామానులుగల పెట్టి 1-కి 2-12-0,

## మిన్సారం అను స్కాంతవుంగరము



ఈ వుంగరమున యుండు స్కాంతశక్తి యెప్పటికైనను చెడవు. ఈ వుంగరము వున్నంతవరకు వాటియందుగల శక్తి మారదు. ఇవి బాలబాలికలు, స్త్రీ పురుషులు ఉపయోగించవచ్చును. వుంగరం 1-కి 1-8-0, వుంగరములు 3-కి 3-12-0



## కాఫ్ కియూర్ అను క్షయహారి

ఈ మందు పుచ్చుకొనిన కఫదగ్గు, ఈదుపు దగ్గ, శ్వాసదగ్గు, క్షయదగ్గు, దగ్గుటవలన కలుగు గొంతు మంట, గొంతు కరకరవు, నిద్రలేకపోవుట, సీతలమైన వస్తువులను బుజించుట వలన కలుగు దగ్గు మొదలగు దగ్గులను ఖండించి కఫమును బయటికి వచ్చునట్లు జేయును. 4 దినములలోనే దీని గుణము తెలియగలదు.

ధర బుడ్డి 1-కి 1-0-0.

## దేవదారి సత్తునూనె



ఈ మహా దేవదారి నూనె అనేక వనమూలికల సరములు, మేలైన దేవదారిసత్తు, ఆవుపాలు మొదలగు యనేక సామానులుచేర్చి తయారుచేయబడినది.

ఈ నూనె వారమునకు రెండు మారులు శిరమున రాసుకొని తలఅంటు స్నానము చేస్తే కన్ను మంటలు, కంటిలో నీరు కారుట, చెవిలో పోట్లు,తలబారం, మెదురు ఉష్ణము,ఒంటితలనొప్పి, సాలేస్వరం, పైత్యపాండు, పచ్చకామాల. హస్తిజ్వరము, నాలుక యెండిపోవుట, కాళ్లు చేతులు మంటలు, శరీరము రము తెలుపగుట మొదలగు మేహ రోగములను నివారించును. ఈ నూనె తలకు రాస్తూ వచ్చుటవలన వెంట్రుకలు నల్లగాను నిడువుగా పెరుగును వెంట్రుకలు కొనబగులుట, రాలుట। మొదలగున్వ మానును, శరీరము పరిమళముగా నుండును. తలఅంటుస్నానము చేసిన దినమున సీతలమైన వస్తువులు బుజించకూడదు. పగటినిద్ర, స్త్రీ సంభోగము మొదలగునవి। పనికిరావు.

ధర ఒక సేరు నూనె డబ్బి। 1-కి రూ 1-12-0.
అర। సేరు ,, ,, 1-0-0.

## సర్వమేహ నివారని ద్రావకము

ఈ ప్రసిద్ధిచెందిన ద్రావకము, వుదయము సందాల రెండువూటలు చొప్పున 10 దినములు పుచ్చుకొనిన బహుదినములుగా దేహములో యిమిడియుండు మేహరోగములు, మేహవాయువు, ధనుర్ వాతము, కాళ్లుపట్లు మేహము వల్ల కలుగు రణములు, పగల్లు, గ్రంధి మొదలగు వ్యాధులను కుదుర్చును. కటినపత్యములేదు. పాలు పెరుగు మొదలగునవన్నియు భుజించవచ్చును, విరేచనము, బలహీనము, ఆయాసము మొదలైనవి కలిగించక సుఖముగా వ్యాధినిఖండించును. ధర సీసా 1-కి 1-8-0.

గమనింపుడు! స్త్రీల పాలిటి వరప్రసాదము!! కొని పరీక్షించుడు!!!

## పుత్రసంతాన సంజీవినూనె



స్త్రీల యొక్క గర్భమున పురుగులుచేరి ఇంద్రియమును నాశపరచుటచేతను పదేపదే భోగేచ్ఛచేయుటవలనను గర్భగోళమునందు కండపెరిగి రక్తగడ్డయున్నను, వాయువు, పైత్యము చేరినను స్త్రీలకు గర్భము నిలువదు. అట్టివారు యీ నూనెను ఉదయం సాయంకాలములందు 1 లేక 3 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు గవించినచో గర్భగోళనమున నుండు అనువిధములగు రోగములను నివర్తించి వెంటనే గర్భము నిలుచునటులు జేయును. ధర 1-కి 2-0-0.

# మన్మథ స్తంభన మాత్రలు



స్నేహితులారా! అనేకులనేక రకములుగా తయారుచేసి అనేక పేర్లు కల్పించి పంపుచుండు మాత్రలను మీరు చవిచూచియే యుందురు. అయితే గుణమును మాత్రము మీరెరిగియుండరనుట నిశ్చయము. మాయొక్క స్తంభనమాత్రలట్టివి కావు. ఈమాత్రలలో నొకటి సాయంకాలము ఆరుగంటలకు నోటవేసుకొని మ్రింగి తర్వాత పాలు తాంబూలము వీటిని పుచ్చుకొన్న పిదప ప్రవర్తించి చూచినచో మహత్తయిన సుఖానందమును పొందగలరు. అనుభంచి చూచినవారికే దీని తత్త్వము తెలియును. ఈ మాత్రలను డైరెక్షనులో చెప్పినమేరకు 10 రోజులు సేవించిరేని పురుష సింహమువలె బలము, తామరపుష్పమువంటి ముఖకాంతియు, సౌర్యము, ధైర్యమున్ను కలుగును. పలుచబడిన యింద్రియమును గట్టిపరచుటకు దీనివంటిది వేరెందును లేదు. ఉపయోగించు విధము మందుతో కూడా పంపబడును. వెంటనే వ్రాయుడు. డబ్బి 1-కి 2-0-0.



# పురుషులు ఉపయోగించు రబ్బరుసాధనము

ఇదియొక అద్భుతమైన గొట్టము. పురుషులు సంభోగకాలమందుపయోగించుటకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. స్త్రీలకుండు అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనముకంటే వేరేదియు ఉపాయములేదు. దీనిని అందరునుపయోగించ వచ్చును. దీనివలన కీడేమియు గలుగదు.

ధర 1-కి 1-0-0.

# స్త్రీలు ఉపయోగింపదగిన సాధనము

శాస్త్ర పరిశీలన మొనర్చి గర్భనిరోధమున కిదియే యని తెలుసుకొనబడిన సాధన మిదియొకటియే. మేలైన రబ్బరుతో తయారు చేయబడినది. పట్టుదారముతో కూడ పంపబడును. పై చెప్పిన సాధనము నెట్లు వాడవలయునో ఆవిధానమును తెలుపునట్టి కాగితమును కూడ పంపెదము. పాశ్చాత్యులీగొట్టమునే ఉపయోగించుచున్నారు.

ధర 1-కి 2-8-0.

# కస్తూరి మాత్రలు



శరీరములో ఏయొక్క వ్యాధి కలుగకుండ యుండ కోరువారు, ప్రతిదినము భోజనానంతరము తాంబూలముతో గాని లేక ఉత్తినేగాని, ఈ మాత్రను సేవించుతూ వచ్చినట్లయితే, పడ్లనొప్పులు, అజీర్ణము, పైత్యవాయువు, జలదోషము, మొదలగు వ్యాధులను ఖండించును. జీర్ణశక్తి గలిగించి నోటియందున్న దుర్వాసన, నోటిపుండ్లను పోగొట్టును, గర్భిణీస్త్రీలు ఈమాత్రను సేవించిన ప్రసవకాలమందు గలుగు సీతలం, జన్ని, సైత్యం మొదలగువ్యాధులనుండి తప్పించుకొనవచ్చును.

పిల్లలనుండి పండు ముసలివాండ్రకును గలుగు కపం, దగ్గు, గొంతులో గురగురపులు, జ్వరం, తలలో భారం, మొదలగు వ్యాధులకు వయస్సుకు తగినట్లు 2 మొదలు 4 మాత్రలు వరకు ఇచ్చిన గుణము కలుగును.


**ధర బుడ్డి 1-కి 0-12-0.**

# సర్పతేలు విషసంజీవిని

(రిజష్టర్ ట్రేడ్డుమార్కు)

మందు పడినతోడనే విషము పారిపోవును! ఏడ్పుతో వచ్చువారు నవ్వుతూ పోవలయును!!

ఈమందువల్ల గుణము లేదని ఋజువుచేయువారికి 100 రూపాయలు బహుమతి.




మనదేశములో ఈమందు ప్రతియింటిలోను ముఖ్యముగా యుండితీరవలయును. ఇది ఆంగ్ల, యునాని, ద్రవిడ, ఆంధ్ర వయిద్య నిపుణులవలన మెప్పుదలపొంది యున్నది. యెన్ని దినములు నిలువయుంచినను ఈమందుయొక్క గుణము మారదు. తేలు, నండ్రగబ్బ, జట్టి, పాము, ఎలుక, ఇంకను యితర విషజంతువుల విషములను రెండు నిముషములలో పరిశుద్ధముగా నివారణ కలుగజేయును.

ప్యాకెట్టు 1-కి 0-8-0.
తపాలా ఖర్చు 0-4-0.

ఒకేసారి 3 ప్యాకెట్లు కొనువారికి
తపాలాఖర్చుతో సహా 1-8-0.

,, 12 ప్యాకెట్లు కొనువారికి
తపాలఖర్చుతో సహా 5-0-0.

వర్తకులకు 100-కి 25 చొప్పున కమీషను యివ్వబడును.

## ఓటోలీల సెంటు




ఈ సెంటు మిక్కిలి వాసనగలది. దీనిని మీ యొక్క చేతిరుమాలులో లేక చొక్కామీద వేయించికొనిన 2 రోజులయినను వాసన మానవు. ఇందులో ఆల్కహాలు, సారాయం మొదలగు నవేమియు కలుపలేదు. ఈ సెంటు బహురమ్యమైన చిన్నపెట్టెలో చిన్న అద్దము మూదితోటి సొగసైన బుడ్డిలో ప్యాకుచేసియుండుట వల్ల క్రిందపడినను విరిగిపోవుటకున్ను వీలుపడదు. ట్రావిలింగు చేయునప్పుడు సదా జేబులోనే వుంచుకొనవచ్చును.

ఒక డ్రాం ధర 1-0-0. అర డ్రాం 0-10-0.

## శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే రచియింపబడిన గ్రంథములు.

| | రూ. | అ. |
|---|---|---|
| "జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృతము" మూడవకూర్పు, 1,276-పుటలును, 48-పటములును గలది. (కాలికోబయిండు) ... ... ... | 4 | 4 |
| "జీవ బ్రహ్మైక్యసార మంజరీద్విపద" 100-పుటలును, 2-పటములునుగలది. ... | 0 | 4 |
| గూఢార్థసంగ్రహసహిత శ్రీ భగవద్గీతాశాస్త్రము ఇది, 672-పుటలును, 8-పటములునుగలది. ... ... ... ... ... | 2 | 4 |
| శరీరదేవాలయ రహస్యార్థ పారిజాతము ... ... ... ... | 0 | 6 |
| శ్రీ కబీరుదాసుచరిత్రము ... ... ... ... ... | 2 | 4 |
| మన్మథశాస్త్రము ... ... ... ... ... | 0 | 12 |

# రతీమన్మథులవలె మీరుకూడ యేల సుఖముగ జీవింపరాదు?

శాస్త్రానుకూలమగు సంసారజీవనము

యువతీ యువకుల సౌఖ్యవర్తనా విధానముల నెరుంగవలసిన ఆవశ్యకత యెంతేని గలదు.

రహస్యముల పేటిక! నవీన కామ కళానిధి.

పూర్వకాలమందు అంతఃపురమందలి రాజపుత్రస్త్రీలు కామశాస్త్రమును క్షుణ్ణముగ పఠించుచుండెడివారు. అట్లులే రాచయువకులుకూడ కామకళ నెరిగియుండెడివారు. అందువలననే ఆకాలపు యువతీ యువకులు సౌఖ్యప్రదమగు సక్రమ శయ్యాగృహవర్తనా రహస్యముల నెరింగి చక్కగ వర్తించుచుండెడివారు. దానిమూలమున ఆదినములందు సంతృప్తి జీవితముండెడిది, నాడు అట్టి గ్రంథములందలి విషయములను స్వానుభవమునకు తెచ్చుకొనిన స్త్రీ పురుషులుండెడివారు. వారీశాస్త్రవ్యాప్తమునకు పాటుపడెడువారు.

నేడట్టి ప్రత్యేకకృషి యొనర్చిన స్త్రీలుగాని పురుషులుగాని కానవచ్చుటలేదు. నాటి తాళపత్రగ్రంథములు కూడ యే మారుమూల రాజస్థానములందో చిక్కువడియున్నది, జనుల అందుబాటులో లేవు,

కాన యిటీవలనే మేముకొంత వ్యయ ప్రయాసలకు లోనై కామశాస్త్ర సంబంధమగు విషయముల నన్నింటిని సేకరించి వాటికి కాలానుగుణ్యముగ జతచేయవలసిన నూతనాంశములను జతచేసి చిత్రపటములుచేర్చి,

# సతీపతికుతూహల రహస్యములు.

అను పేర ప్రచురించియున్నారము. యీ గ్రంథమందు యిరువది మూడు విపులప్రకరణములున్నవి. ఈ పెద్దగ్రంథమందు యువతీ|యువకులందలి జాతులు, లక్షణములు, ఆచారములు, వర్తనా విధానములు, వారు వారు వాంఛించు సౌఖ్యమార్గములు మున్నగు నవన్నియు చక్కగ పొందుపరుపబడియున్నవి. |నాయికా నాయకులు వారి వారి ప్రధానోద్దేశములు, వివాహ విధానములు, శయ్యలు, వాటియందలి స్త్రీ పురుష వర్తనలు, యువతీ యువకులకు ప్రేమ యెట్లు వెలయగలదు? అనుకూల వర్తనమును గలిగి దంపతులు సుఖించుటెట్లు బంధనలయొక్క యవసరము మున్నగువిషయములన్నియు యీ గ్రంథమందు పొందుపరుప బడియున్నవి. కనుక యీ సతీ పతి కుతూహల రహస్యములను కొని చదువవలయును. ముద్దులొల్కురీతి ముచ్చటగ ముద్రింపబడిన యీ పెద్దగ్రంథమును ప్రతి యువతీ యువకుడు కొనితీరవలయును.

గ్రంథము వెల 1 కి రూ. 2. పోస్టుకర్చు అ. 7.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

రెండు గ్రంథములు ఒకేమారు కొనుచో పోస్టుఖర్చులను మేమే భరింతుము.

ఆపదనుండి రక్షించునది!

అందరిని యాదరించునది!!

సుప్రసిద్ధ ద్రవిడ గ్రంథకర్తయగు దూశి రాజగోపాల భూపతిగారి గ్రంథమున కనువాదము. డెమ్మి 250 పేజీలుగలది. 16 చిత్రపటములతో గూడినది. దళసరి కాగితములపై అచ్చువేయబడి అందముగ బైండుచేయబడినది.

వెల రు. **1-4-0.** ఆనందబోధిని చందాదారులకు రు. **1-0-0.**

పోస్టుఖర్చు ప్రత్యేకము.

# మతివంచన దీపిక.

ముఖ్యముగా గమనించ వలసిన విషయములు.

ధర్మదేవతయు, సత్యదేవతయు తలవిరబోసి నాట్యము చేసిన పుణ్యభూమియగు మన భరతఖండమున, కలిప్రవేశమునుండియు ప్రజలు ప్రకృతికి లోనై ధర్మచింతనుండి తప్పి యధర్మ చింతకు వశులై యల్లలాడుచున్నారు, దాని ఫలితముగ దేశమున క్షామదేవతయు, ప్రజలకు సోమరితనమును తాండవమాడుచున్నది, ఇట్టిస్థితికి దేశము పాల్పడుట వలన, వంచన, అబద్ధము, పంచమహా పాతకములు, కనివిని యెఱుగని విధములగు మోసములు, దినదినేక్రొత్త మాదిరీలుగ పరిణమించు వ్యాపారమున మోసము, వ్యవసాయమున మోసము, వేడుకలలోను మోసము, వైద్య మాంత్రికమున వంచన, జ్యోతిషమునను మోసము, హోటళ్ళలోను మోసము, రైలులోను మోసము, స్టీమరులోను మోసము, నీతిసభలలోను మోసము, దేశసేవలోను మోసము, దేవాలయములలో మోసము తటాకములలో మోసము, ఇటుల ప్రజలు ప్రవేశించు చోటెల్ల మోసములుగనే కనబడుచున్నది. ప్రపంచమంతయు నిటులే మోసమయముగ నుండుటచే, నిర్వాచకులగువారు ఇట్టి మోసముల జిక్కి పరితపించుచున్నారు. కాన నా మోసములకు వశులు కాకుండుట కీగ్రంథములో 121 మోసములు మిక్కిలి సాధనభూతముగ నుండునటుల వ్రాయ మోసకార్యములెటుల జరుగుచున్నదనియు దాని యాంతర్య రహస్యములు వీగ్రంథమున వివరముగ వ్రాయబడియున్నది. దీనిని చదువుట వలన వంచకుల మాయాజాలములనుండి తప్పి యన్నిటను జాగ్రతగలిగి యుందురనుట నిశ్చయము. మోసములకు జిక్కి చేతిద్రవ్యమును దారబోసికొనక సమర్థులై యుండుటకిది మార్గము తప్పక జూపును. ఇదిగాక ద్రవిడభాషలో నప్పటికే మూడు ముద్రణలు అయిపోయి నాలుగవ ముద్రణ జరుగుచున్నవి.

ఆంధ్రము చదువు ఆంధ్రసోదరుడా!

## నీయంత నీవే ఇంగ్లీషు నేర్చుకొననిచ్ఛగలదా!?

అటులైన నేడే ప్రారంభింపుము.

ఆంగ్లభాష యీ దినములం దందరికిని అవసరమై యున్నది, అట్టియవసరమువ అందరును యీ భాషా పరిచయమును గలిగించుకొన వలయును, చిన్నతనమున అవకాశములు లేమిచే ఒక ఆంధ్రము నే చదువుకొని తమతమ పనులను సాగించుకొనుచుండు స్త్రీ పురుషులు నేడు స్వయముగ యింటియొద్ద చాల సులభముగ ఆంగ్ల భాషను నేర్చుకొనుట కవకాశము కల్పింప బడినది. ఆంధ్రభాషా పరిచయముగలవారు నూతనమై విపులమైయున్న,

# ఆనంద ఆంగ్ల భాషా బోధిని.




వెంటనే తెప్పించి చదువుకొనవలయును, ఈ యుత్తమ గ్రంథము నిదివరలో వేలకొలది ఆంధ్రము తెలిసిన ఆంధ్రు లుపయోగించి ఇంగ్లీషు భాషను నేర్చుకొని యెక్కువ లాభము సంపాదించు చున్నారు. ఈ గ్రంథమందు అక్షరములు, వాటిఉచ్చారణ, పదములు, వాటిధ్వని, వాక్యములు, వాటి రూపము, వాక్యము నెట్లు సునాయాసముగ వ్రాయుట, ప్రయోగించుట మున్నగు విషయములన్నియు ఆంధ్రమునను, వాటి ముందు ఆంగ్లమునను వ్రాయబడి యున్నవి, ఉపాధ్యాయుడు లేకుండ, ఆ కొరతపాఠకునకు లేకుండ చేయగల దిదియొక్కటియె గ్రంథము.

ఈ గ్రంథసహాయమున ఆంగ్లమును చదువుట, వ్రాయను, సంభాషించుట కొలదిమాసములలోన నేఅలవాటుపడవచ్చును. పదివత్సరముల కాలములో నేర్చుకొను ఇంగ్లీషుభాష ఆరుమాసములలో నేర్చుకొనవచ్చును. ఈ ఉత్తమగ్రంథనుందు ఆంగ్ల కథలు 16 నిండు పేజీలచిత్రములును గలవు. 728 పేజీల యీ బ్రహ్మగ్రంథము తెలుగు తెలిసిన ప్రతి ఆంధ్రుడును చదువవలయును.

పుస్తకము వెల 2 రూపాయిలు. పోస్టేజి 8 అణాలు.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

ఈ పుస్తకము ద్రావిడభాషలో కూడ నున్నది. వెల రు. 2.

అత్యద్భుతములు!   అపూర్వములు!!   నీతిబోధకములు!!!

# కుటుంబ వినోద కథలు.

ఈ పుస్తకమునందు అణిగియుండెడి 13 అద్భుతకథల సూచిక.

దీని వెల]   [రూ. 1-8-0

1. పతీధర్మము, 2. ధనము వచ్చినటులే పోవును, తల్లి చేసినమేలు, 4. పైకము పంక్తియందు కులము పెంటయందు, 5. పాత్రమెఱింగి బిచ్చముపెట్టుము, 6. గోత్రమెఱింగి కన్యకనిమ్ము, 7. ప్రేమగల భార్యయుఁ దెలివిలేనిభర్తయు, 8. భర్తను సన్యసింపజేసిన భార్య, 9. భర్తనుజంపిన భార్య, 10. భార్యనుజంపిన భర్త, 11. నవనాగరికత, బాలాంబ చేసిన బహుమోసము, 13. చిత్తమున గిలంగిన చిత్రాంగి లేక కండ్లగప్పెడి కాముకు.

మిత్రులారా! మన దేశమునందు ప్రతికుటుంబమునందును సోదరుల మూలముననో, జ్ఞాతుల మూలముననో, తల్లిదండ్రుల మూలముననో, పుత్రుల మూలముననో, పుత్రికల మూలముననో, అత్తమామల మూలముననో, అల్లుని మూలముననో, కోడలిమూలముననో, అవ్వమూలముననో, తాతమూలముననో, బంధువులమూలముననో, స్నేహితుల మూలముననో, నౌకరులమూలముననో, మఱి యితరుల మూలముననో, ఎట్టులో ఒకవిధమున మనస్తాపము లేర్పడి కలహములు క్రమక్రమముగా బెరిగి కోర్టులకెక్కునట్లు లేర్పడుటయును, కొట్లుదెబ్బలు, హత్యలు మున్నగు నవమానకరములగు సంభవము లేర్పడుటయు నీకాలమున సర్వసాధారణమైయున్నది. అట్టిఘోరములగు విపత్తులకు లోనైనకుటుంబములీ "కుటుంబ వినోదకథలు" అను పుస్తకమునుగొని తమ కుటుంబములోనివారి కిచ్చినచో, వారందలి నీతిబోధకములగు కథలను బఠించి సన్మార్గములనెఱింగి పైగనిన ఘోరవిపత్తులకు పాల్పడక దమజీవితమును నడపుకొనగలుగుదురనుటకు సందియము లేదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సకలసర్వగుణ అదృష్టదీపిక 1 భాగం | 0-10-0 | మహామంత్రరహస్యము | 2- 8-0 | రామగురుబోధామృతసారతత్వ విచారము | 0-12-0 |
| ,, ,, 2-వ భాగం | 0-14-0 | అగస్త్య పంచపక్షుల శాస్త్రము | 1- 8-0 | | |
| పులిప్పాణి వైద్యరహస్యము | 1- 8-0 | పంచపాండవ అజ్ఞాతవాసము | 1- 8-0 | సత్యహరిశ్చంద్ర | 0-12-0 |
| వ్రణచికిత్స | 0- 8-0 | కాశీరామేశ్వర యాత్రాదర్పణము | 0-12-0 | సరస్వతీ కళ్యాణపాటలు | 0- 8-0 |

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

0-12-0

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

# మిత్రద్రోహము.

ఇదివఱకిట్టి నవల వెలువడలేదు ? ఇది అపరాధాన్వేషకనవల ? తిన్నయింటికి వాసాలెంచు దుష్టునివలె నొకడు స్నేహితునిమూలమున బాగుపడి స్నేహితుడు చెల్లుబడిగలవాడుకాగా తనకౌభాగ్యము లభింపకపోయెగదాయని వగచి తాను ఒకతెనుచంపి ఆనేరము నితనిపై మోపుట మొదలగునవి చాలయద్భుతముగను శోకరసపూరితముగా నుండును. సిగరెట్టు మూలమున నిజము బయలుపడుట.

గ్లేజు కాగితం ప్రతి 1-కి 0 8 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు రు. 0-6-0 మాత్రమే.

# లీలా లేక సురేంద్ర నగరమణి.

భారతీయులందఱును రాజభక్తిగలవారనుట కరతలామలకమువంటిది. అట్టి రాజభక్తి యీగ్రంథమున ననేకచోటులఁ గథారూపంబునఁ జూపఁబడియున్నది. "తిన్నయింటి వాసాలెంచుట" యను నార్యోక్తి యీకథలో వచ్చు అంకిరెడ్డి వృత్తాంతమును జక్కఁగా వివరింపఁబడియున్నది. తనకు మేలు చేసినవారికిఁ గీడుచేయ దలంపుగొని యందులకై యీయింటికి రెడ్డిపన్నినకుట్రలు చదువఁజదువ నింపై భయావహంబై యుండును. తనకు ముందు వెనుకలు దెలియని లీలా మదనమంజరులకు యోగిన చేసిన మహోపకారము అంకిరెడ్డితల దన్నినట్టులుండును. "రాజు నాడు వేధించిన దేవుడునిలిచి వేధించును" నీతిని దెలుపు వృత్తాంతముచదివి యెఱుంగఁదగినదేగాని నోటజెప్ప సాధ్యంబుగానిది. "బెదరినవానికి లోకమంతయు పిశాచమగు" నన్నట్లు దైవప్రీతిగా సహాయముచేయవచ్చిన ధరణిరాజును గడ్డిదొంగయని భావించి యవమానకర కార్యంబుల లీలాచేయుట కరుణాశోకరసంబుల కాస్పదంబు. సకలసౌభాగ్యంబుల కాస్పదంబైన దైవవనంబు చూచుటకై లీలా ధరణిరాజులు, మదనమంజరీ మనమోహనులు అంకిరెడ్డి దర్వీకరుఁడు చేసినప్రయత్నములు చదువంజదువ నానందప్రాయమై యుండును. బాలురకు మాతృపితృభక్తియు, స్త్రీలకు పతియందలి ప్రేమయు పురుషులకు రాజవిశ్వాసమును వర్ధిల్లును.

గ్లేజు కాగితం ప్రతి 1-కి 1 0 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# యశోదర.

రాజాంతఃపురమునకు వెనుకప్రక్కననుండు తోటలో నొక ముదుసలి యాడుదయు నొకపడుచు నొక పొదరింటఁ గూర్చునియున్నారు. వారందు చోటికే రాజప్రియయును వచ్చుచున్నవారు, ముదుసలిది నిజముగా నాడుదికాదు. ఆడవేషముఁ దాల్చిన యొక ముసలిజోస్యుఁడు రాజునకు ప్రియుఁడు, అంతఃపురమునందు వారియొద్దనే రాజమర్మంబుల నెఱింగి జోస్యము చెప్పుచుండెడివాడు, పలుదినములదొంగ యొకనాటికిఁజిక్కునని నేటికి వీఁడు రాజునొద్దఁజిక్కెను. మిగులసారవంతము చదివినగాని యిందలిరుచి తెలియదు. చక్రవర్తికడకు నొకసందేశముగొని యశోధరవచ్చుచుండ. ధీరభిలుండను నొక దొంగ ఆమెనెత్తికొనిపోబడెను. దీనిచదివినవారికే నన్నియుఁ జక్కఁగాఁదెటపడును.

గ్లేజు కాగితం ప్రతి 1-కి 0-12-0.

ఆనందబోధిని చందాదారులకు 0-10-0 మాత్రమే.

# శ్రీ నానాజీవ వాదకట్టళై

శ్రీ నానాజీవ వాదకట్టళై అను శ్రీ నానాజీవ వాద ఏర్పాటు గ్రంథము శ్రీ శేషాద్రి శివులచే వ్రాయబడి శ్రీ చిన్మయానంద స్వాములవారిచే ఆంధ్రీకరింపబడి చిన్నసైజున ముద్రింపబడినవి. ఇందు ప్రకృతిస్వరూపము, జీవుల నిరూపణములు, కర్మేంద్రియముల స్వభావములు, తత్వముల త్రయలవిధము మున్నగు విషయములయందు పొందుపరుపబడినవి. చిత్రపటములతో కూడిన ఈగ్రంథమును ఆధ్యాత్మిక చింతనముగల ప్రతియాంధ్రుడును చదువవలయును. వెల 8 అణాలు.

# మాయా రాక్షసుని జయించిన మనోరమ.

ఇందొక పడతి తనపతినిగానక యతనికెట్టి విపత్తు మూడినదోయని యెంచి, పురుషవేషంబుధరించి వెదుకబోవుటయు, నాయాదేశంబుల ప్రజలకుంగల కష్టంబుల నివర్తింపఁజేయుచు, నచటచట వివాహంబులాడుచు నాకన్నెలకుఁ దగుబుద్ధులంజెప్పి వారిని దనకు సహాయులుగా చేసికొనుచు దనమగని నుంచియుండిన రాక్షసునింజంపి తావివాహం బాడిన కన్యలఁ దనమగనికి బెండ్లిచేయుట మొదలగు మనోహరంబులగు కథలతోనిండి చెవులకింపయి చదువఁ బెంపయియున్నది. పురుషులేగాక స్త్రీలును దీనింకొని చదివిన భర్తలయెడ తమకుండవలసిన భయభక్తులు వలపులు మొదలగునవియెఱుంగవగును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# సహోదర ప్రేమ

ఇది దొరతనమువారి వలన పాఠశాలలకు అంగీకరింపబడి యున్నది.

ఈ పైపేరుతుగల క్రొత్తనవలఇంటిదాని నిదివఱకెన్నడును జదివియు వినియుండరు ఇందొకడు తనతమ్ముని యాత్మహత్యనుండి తప్పింప నానేరంబు నన్నరయే చేసినటుల నిందమోపుట మిగుల పరితాపకరంబుగను నాశ్చర్య జనకంబుగా నుండును తల్లియది సత్యమనినమ్మి పుత్రునిద్వేషించుట యధికపరితాపము నిచ్చును. తమ్ముడుచేసిన నేరంబును దానుజేసినటుల నొప్పుకొనుట కరుణాభరంబై యుండును. అదియిదియను నేందుకు, ఈకథయందు పితృమాతృభక్తి పుత్రవాత్సల్యము సోదరసౌహార్ధము మొదలగు నీతులనుదెలుపుచు రసంబులకాకరమై చదువువారికి వినువారికి నింపును సొంపును గలిగించుచుండును, చదివి యానందించినవారికి నీనవలాయందలి స్వారస్యము తేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# జగదేకరంభ.

జగదేకరంభయన నీమరియే జగదేకరంభ రంభయన దేహసౌందర్యముచే తెలుగంటివారిని మెప్పించునది యని యనుకొనకుడు. ఈ పతివ్రతామతల్లికథను జదివిచూడుడు, సౌందర్య మొకటియేగాక కులవిద్యాతారుణ్య సౌజన్య శ్రీబలదాన శౌర్యకరుణాశోభితయై లోకుల నెటుల మెప్పించినదికందురు. అశ్లీల వాక్యంబులచేనిండిన పుస్తకముల మీసోదరీమణులకును భార్యలకిచ్చి యేల మొగము ముడువఁ జేసెదరు? ఇందు నెట్టియశ్లీల భయములుండదు కథానాయకి పంచముఖ రాక్షసుని మాయోపాయము చేసి జంపుట చదువ జదువ మనోహరము. మనోరమ కథవలెనే యిందు నొకకథకు సాటిగాజెప్ప నుపకథలనేకముగలవు ప్రతికథయందును ఆనందముయాధస చుండును. చదువు వారలకేగాని ఇతరలకు పట్టిడుము పట్టుపడనిదగుటచేత గ్రంథమునుకొని చదివి యానందింపుడు.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# అత్తల యార్భాటమున కోర్వని కోడండ్ర ప్రలాపము

ఈ పుస్తకమును నత్తలగువారలు ఆర్భాటంబులమాని తమకోడండ్రను కూతుండ్రవలె భావించి వారికి వలయునవి సమకూర్తురను తలంపుతో వెలియిడనుంకించితిమి. దీనియందు అత్తలైనవారలు తమ కోడండ్రను యేరీతిని వేపుకొనితిందురో యాపతుద్ధ అన్నియు నెనిమిది గోడండ్ర సంవాదములో ముగింపడియున్నది. ఈ పుస్తకము మాత్రము కోరువారు వాటిధరతోటి అర్ధణాబిళ్ళ పంపవలయును. వెల అ.2.

# ఐరోపాఖండ యుద్ధ చరిత్రము.

గతించిన ౪ సం॥ ఐరోపాఖండమున జరిగిన ఘోరయుద్ధమును గుఱించిన చరిత్రమంతయు నొకటి యువదలక ఆరంభము మొదలు ముగియువంత వఱకును గొప్పపుస్తకరూపముగ వ్రాసి యెన్నటికి నుపయోగించునటులఁ బ్రకటించియున్నాము. ఈ మహాసంగ్రామములకు కారణములు, గతించిన 100 యేండ్లనుండ బహువిధంబుల నేర్పడుచుండినవి. ఐరోపియా చరిత్రముల నుండియు, ఐరోపియా పత్రికలనుండియు నాకారణంబుల గైకొని విస్తరించి వ్రాసి యుద్ధముచేయు విధాయకంబులను యుద్ధమునందు నడచుకొనఁదగిన ప్రవర్తనలను వివరించి “ఐరోపాఖండ యుద్ధచరిత్రము” అను పేర వెలియిడియున్నాము ఐరోపా ఖండమునందలి రాజాంగవిషయంబుల సులభముగ నెఱింగికొనుటకు ఈ గ్రంథము పెద్దచరిత్రముగను, ముఖ్యాధారముగను పనికివచ్చునటుల తేటతెనుగున వ్రాయబడియున్నది. యుద్ధమున వాడుకొను ఆయుధములును, వాని నిర్మాణములును అనేక చిత్రపటములచేఁ జక్కఁగాఁ దెలియునటులఁ జూపబడియున్నది. చిత్రపటములనగా ఫోటోయెత్తి దానినుండి సిద్ధపఱుపఁబడిన అఫ్టోన్ పటములు. ఈ యుద్ధచరిత్రమునకనియే మేలైనవిగా దాదాపు 100 పటములు గలవు.

**గ్లేసుకాగితములలో ముద్రించినది 1, ౨ భాగములు రూ. 1-0-0. తపాలఖర్చులు వేరు.**

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# సహదేవశాస్త్రము.

వెల 2 అణాలు.

గొడ్లకు చికిత్సచేయు గ్రంథము. పద్యమునకు తాత్పర్యము.

ఈ గ్రంథమున ఇదివరకు పద్యములు మాత్రముండునది. అవి తప్పుల తడకలై చదువుట కసాధ్యమై కండ్లకు తెలియని అక్షరములతో ముద్రించి యుండెను. ఆతప్పులుగల పద్యములును చదివి ఒక అర్థమునకు మరొక అర్థము జేయునట్లుండెను. అట్టిలోపములను నివారించి పద్యములను చక్కగ సవరించి వాటికి తగిన అర్థములతో తాత్పర్యము వ్రాయబడియున్నది. వీటిని చదివి పశువులకుగల రోగములను గుర్తెరిగి రోగమునకు తగినట్లు ఔషధముల నివ్వవచ్చును. ఔషధములు తయారుచేయు విధముకూలుడ చక్కగా వ్రాయబడియున్నవి.

# హస్తరేఖాశాస్త్రము



విశదముగా తెలియగల 300 చిత్రములతోగూడి స్త్రీ, బాలురు సైతము చదువుట కనుకూలించు తేటతెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంథముచేత ఆయుస్సు, వివాహలాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము. సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము, శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేకవిషయములను సులభముగా దెలిసికొనవచ్చును. ఇంకను, విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గుసాధనంబులన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పవృక్షము వంటిదని దీని నామూలాగ్రము ఒక్కమారు చదువువారే చెప్పసాహసింతురనుట నెంతయు సందియంబులేదు. దీని వెల 2-0-0.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అహల్య | 1 | 0 | 0 | శ్రీకృష్ణమిశ్రీయ దశాభుక్తి నిర్ణయము | 1 | 8 | 0 |
| పంచపాండవుల వనవాసము | 0 | 8 | 0 | నవనీతారిష్టము | 0 | 8 | 0 |
| దాంపత రహస్యములు | 1 | 0 | 0 | సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి | | | |
| శ్రీరామ అశ్వమేధయాగము | | | | 2-వ భాగము | 2 | 0 | 0 |
| కాలికోబయిండు | 2 | 8 | 0 | సుజ్ఞానరత్నావళి | 0 | 8 | 0 |

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

| | |
|---|---|
| జ్ఞానప్రదీపిక అను ఫలయాళిప్రశ్నలు. | 1.8-0 |
| గ్లేసు కాలికో | 2-0-0 |
| పడకటింటి రహస్యాలు | 1-0-0 |
| ,, గ్లేసు. | 1-8-0 |
| ,, లండన్ రాయల్ ఎడిషన్ | 2-0-0 |
| సమ్మోహనశాస్త్రము అందు అదృష్టరాజము (ప్రాక్టికల్ మెస్మరిసమ్ అందు హిప్నాటిసమ్) గ్లేసు | 1.8-0 |
| ఇందుకు అభ్యాసనాచక్రము | 0.4.0 |
| శ్రీ సీతారామాంజనేయ సంవాదము | |
| టీకాతాత్పర్య విశేషార్థ సహితము | 3.3.9 |
| ,, కాలికో | 3.0.0 |
| ,, గ్లేసు కాలికో | 8-8.0 |
| రసయోగ రత్నాకరము, తాత్పర్య సహితం | 0.12.0 |
| ,, గ్లేసు | 1-0.0 |
| ,, గ్లేసు కాలికోబయిండు | 1-4.0 |
| వైద్యవిధానము గ్లేసు | 0.8.0 |
| ,, కాలికో బైయిండు | 0.12.0 |
| పర్వతు పాక రత్నావళి గ్లేసు | 0.6.0 |
| సుశ్రుత శారీరస్థానము పటములతో చిన్న సైజు గ్లేసు కాలికోబయిండు | 2.8.0 |
| నాడీ నిదానము | 0-3.0 |
| అనుపమానమంజరి గ్లేసు | 0-8-0 |
| సర్పశాస్త్రము గ్లేసు | 0-8.0 |
| బృహజ్జాతకము క్రొత్త కూర్పు | 1.8.0 |
| ,, గ్లేసు చక్కని కాలికో బయిండు | 2-0.0 |
| సుశీల మైనావతి అను పతివ్రతా శిరోమణి యొక్క కథ. | 0.8.0 |
| శ్రీబాలవైద్యసుధాబ్ధి | 2.8.0 |
| పుట్టుమచ్చలఫలము | 0.2-0 |
| కాలగుణాదర్శనము అను శ్రీతిరుపతి వేంకటేశ్వర శతకము | 0.2.0 |
| కన్యకాంబా తారావళి ఇందు భక్తిరసమైన పద్యములు గలవు. | 0.2.0 |
| ఆంగ్లేయ ఔషధయోగములు | 0.12.0 |
| మనోవశ్యతత్వశాస్త్రము (హిప్నాటిసమ్) | 0.5.0 |
| శివస్తోత్రామృతము | 0.4.0 |
| వికటకథా నీతి ప్రహసనము | 0.6.0 |

| | |
|---|---|
| కపట వేశ్యానాటకము-యక్షగానము | 0.10-0 |
| బాణాసుర యుద్ధము, పదము | 0.12.0 |
| జగత్ప్రసిద్ధమగు కల్కిపురాణము | 0.12.0 |
| ,, గ్లేసు | 1-0.0 |
| అష్టోత్తరశత సహస్రనామకదంబము | 1.0.0 |
| తెనాలి రామలింగని వినోద కథలు | 0.4.0 |
| నేనేదొంగను 170 పేజీలు గ్లేసు | 0.8.0 |
| శమంతసేన | 0.4-0 |
| మరకతవల్లి, నవల చిన్నసైజు గ్లేసు | 0-10-0 |
| ,, కాలికోబయిండు | 0.14.0 |
| స్త్రీపురుష ప్రేమ రహస్యములు | 1.0.0 |
| భజనకీర్తనలు | 0.6.0 |
| గ్రహస్థాశ్రమ రహస్యములు | 1-8.0 |
| నాగడి కూతురు | 0.2.0 |
| రామాబాయి (బొంబాయిలో జరిగినకథ) | 0.6.0 |
| బట్టి విక్రమాదిత్యుని కథ | 2.0.0 |
| శ్రీభక్త విజయము | 0.8.0 |
| వినోద కథా కల్పవల్లి గ్లేసు కాలికో | 4.0-0 |
| సకల సర్వగుణ అదృష్ట దీపిక | 0.8-0 |
| పెద్దచ్చు వేమన పద్యములు | 2.0.0 |
| ,, గ్లేసు | 2.8.0 |
| సిద్ధమూలికా రహస్యము | 1.0-0 |
| నాబండ బ్రతుకు | 0.2.0 |
| మజిలీ కథలు | 1.0-0 |
| మొగముండ | 0-2-0 |
| హస్తశాస్త్రము 300 చిత్రములతో | 2.0-0 |
| పులిప్పాణి వయిద్య రహస్యము | 1-8-0 |
| శుష్కవేదాంతతమో భాస్కరము | 1-4-0 |
| మరణవేదన | 0-3-0 |
| మంత్రసాని శాస్త్రము | 1-0-0 |
| జన్మశాసనము సంతాన నిరోధము | 2-0-0 |
| చోర శోధకుడు (నవల) | 1-4-0 |
| సువర్ణకేసరి కృష్ణ సేన (నవల) | 1-0-0 |
| ప్రియ దర్శిని (నవల) | 1-4-0 |
| రత్నాబాయి ,, | 0-8-0 |
| కలియుగ దర్పణము (నాటకము) | 1-0-0 |
| మనోరమా విజయము ,, | 1-0-0 |
| ఆంధ్రవిజయము ,, | 1-0-0 |

# ఆనందబోధిని

# ప్రథమ సంపుటము.

500 పేజీల కథలు, వ్యాసములు, పద్యములు, చిత్రములు,
హాస్యము గల సంపుటము.

కాలికోబైండు చేసినది గృహములకు గ్రంథాలయములకు అలంకారము.

ప్రతి 1-కి రూ. 1-8-0 మాత్రమే.

కొలది కాపీలుమాత్రమే కలవు. (అంచెకూలి ప్రత్యేకము)

మేనేజర్:
ఆనందబోధిని కార్యాలయము,
పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

---

# ఏజంట్లు కావలెను.

మంచిలాభము తక్షణమే వ్రాయుడు.

మా ఆనందబోధిని పత్రిక తరపున పనిచేయుటకు యీ దిగువ నగరములందు చురుకుగ పనిచేయగల యేజంట్లు కావలయును. ఏజంట్లుగా పనిచేయువారికి మంచి లాభము కలదు.

ఏజంట్లు కావలసిన స్థలములు.

| | |
|---|---|
| నెల్లూరు | కాకినాడ |
| గుంటూరు | అనకాపల్లి |
| తెనాలి | విశాఖపట్నము |
| బెజవాడ | రంగూన్ |
| రాజమహేంద్రవరము | విజయనగరము |
| అమలాపురము | బరహంపురము |

వివరములకు వ్రాయుడు.

మేనేజర్:
ఆనందబోధిని కార్యాలయము,
పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

అనుకొనినంతనే అరవసోదరులకు

అన్నామలై విశ్వవిద్యాలయము అమరినది.

కొన్నియేండ్లు తల్లక్రిందులు తపస్సుచేసిననేగాని

ఆంధ్రులకు విశ్వకళాపరిషత్తు దొరుకలేదు.

అటులనే అరవదేశములో

వ్యవసాయసౌకర్యములు

ప్రాథమిక పాఠశాలలు

వ్యాపారములు

యెక్కువగ నున్నవి.

ఈ భేదమునకు కారణము?

అరవసోదరులకు పత్రికాదరణ మెక్కువ

పత్రికలు యెక్కువ

పత్రికాప్రచార మెక్కువ

పత్రిక బయలుదేరినదనగనే వేలకొలది చందాదారులు

మీకేల యీ యుదాసీనత?

**ఆనందబోధిని.**

ఆనందబోధినికి 2-వ వత్సరము ముగియనున్నది. 3-వ వత్సరమున వేలకొలదిగ చందాదారులు కందు. సం॥ చందా 1 రూపాయి మాత్రమే.

పోస్టుబాక్సు నెం. **167**, మదరాసు.



PRINTED & PUBLISHED BY N. MUNISAWMI MUDALIAR,
AT THE "ANANDA BODHINI" POWER PRESS,
No. 6, LAWYER CHINNATHAMBI MUDALI STREET, SOWCARPET, MADRAS.